


ప్రకాశకులు:


ఈశ్వర బుక్ డిపో,

రాజమండ్రి.

చలాకీపిల్ల

గ్రంథకర్త:

కల్లూరి సూర్యనారాయణశర్మగారు.



16 నెం. టెలిఫోను.

గ్రంథకర్త:— జే. వి. రాధాకృష్ణన్ గారు.

నవలలను జదువువారందరును తొలుత చరిత్రలను జదువు గ గము నశించినది. సాంఘికనవలలపైకి నాగరికుల దృష్టులుమా మరలును. జనసామాన్యము డిటెక్టివునవలలనే యెక్కుడు స్తుంది. అందులో భయంకరములైన ఘట్టాలుంటే విసుగుదల. టెలిఫోనులో కేశవరావనే దొంగ పెద్ద పెద్ద నేరాలుచేసి పొంది, మారుపేర్లతో కంపెనీలు స్థాపించి, గవర్నమెంటుద్యో గమును తీసుకొన్నవారికి జమీందార్లవద్దను దివాన్గిరీ మొద లభించినట్లుగా కారాగృహ శిక్ష ననుభవించివచ్చినదొంగలక సును బట్టి జీతము హెచ్చుగానిచ్చి పెద్దకంపెనీ స్థాపించి లక్షల పాదిస్తున్నారు. ప్రసాదరావనే ప్రత్తేదా రాతసిని బట్ట య చరితార్థుడై న్యాయాసు. రంగయ్య యను నిరపరాధి శిక్షింపబడ్డా కథను కాకినాడ ముఖ్యస్థానము. వర్ణనలు, ప్రకరణముల ప్రక అద్భుతముగా నుండును. కేశవరావు యేవిధంగా పట్టుబడ్డాడో కోవాలంటె అక్షరము తప్పకుండా పుస్తకం చదవాలిసిందే.

వెల 1—

కావలసినచో:—

కర్రా అచ్చయ్య అండు

ఈశ్వర బుక్ డిపో,

రాజమం

ప్రథమ ముద్రణము.

చలాకీపిల్ల

సర్వహక్కులు

ప్రకాశకులవి.

ప్రకాశకులు:

కర్రా అచ్చయ్యా అండ్ సన్సు,

ఈశ్వర బుక్ డిపో,

రాజమండ్రి.

శ్రీ ప్రభాసీ ప్రెస్,

రాజమండ్రి.


ఒక రూపాయి
ONE
RUPEE
INDIA
1913

విషయసూచిక.



పుట.



చలాకీపిల్ల.



మొదటి ప్రకరణము.

—:0:—

వసంతోదయము సర్వజనహృదయానందకరమై యొప్పుచుండెను. వృక్షము లన్నియు మలినాంబరముల విడచి నిర్మలవసనంబుల ధరించినట్లు లేజిగుళ్ళతో నొప్పుచు వసంతు నాహ్వానించుచున్నది. సంపూర్ణోత్సాహపూరితుండై యరుదెంచుచున్న వసంతునకు మంగళకరగీతములు పాడుచున్నట్టి యనుపుల్లని చిగుళ్ళను మెక్కి మనోహరంబుగ కోకిలలు పాడదొడంగినవి. అట్టి మనోహరమగునట్టి ప్రకృతి యందు పౌరు లనుభవించుచున్న యానంద మింతింతయని పొగడ నసాధ్యము.

అరుణోదయారంభముననే సుకేపల్లెయందు సంపన్నయువతి నిద్రనుండి మేల్కాంచి కాలకృత్యములం దీర్చుకొని వీధిగుమ్మములోనికి వచ్చెను. ఆమె సుగుణవతి. పదునారువత్సరముల ప్రాయము గలది. నీలికురులు, తెల్లనికన్నులు, విశాలమైన నుదురు, గుండ్రని మోము, సౌందర్యమును చాటుచుండెను.

ఆమె వీధిగుమ్మము చేరి సూర్యోదయమును నిరీక్షించుచుండెను. అంతయుదయముననే యామె సూర్యోదయమునకు నిరీక్షించుచుండెను? పాఠకులారా! ముందు మన మాయువతి నివసించుచున్న గృహపరిస్థితులు దెలిసికొనవలసియున్నది. ఆమె నివసించుచున్న పాకపూరిల్లు.

ఆయిల్లు పోలవరమునకు మైలుదూరములోనున్నది. అదనిర్జనప్రదేశము. ఆచుట్టుప్రక్కల జనసంచారమిసుమంతయు లేదు. అట్టిస్థితిలో నామె నిరీక్షించుచున్న దెవ్వరికొఱకో!

ఆయువతి యకారణంబుగ నేపనియుఁ జేయునది కాదు. నిజముగ నామె యొకనికై పూర్ణహృదయముతోనే నిరీక్షించుచుండెను. ఆమె ముఖమున నొకవైపు నిరాశయు, వేఱొకవైపు సంతోషపూరితమైన యుత్సాహమును దాండవించుచున్నవి.

సరిగ నాసమయమునకే యొకయువకుఁడశ్వారూఢుఁడై యా మార్గముననే సమీపించెను. ఆయువకునిఁ గాంచినంత నామెయుత్సాహము ద్విగుణీకృతమయ్యెను. నేత్రములు వికాసము గాంచెను. చంద్రోదయకాలమున నా సముద్రమువలె నామెహృదయ ముప్పొంగి పోయెను. ఆయువకుని మొగమెన్నఁడామెకుఁ గోచరించినప్పటినుండియుఁ దన యశ్వమును నామార్గముననే నడిపింపఁ దొడఁగెను. ఆయువతీ యువకుల చూపులొకదానితో నొకటి సంఘటించి పోయినవి. అదృష్టములనుండి మహాదర్శ సముత్పన్నమును, అపూర్వమును, నమోఘమును, నిశ్చలము, నిర్మలమునైన ప్రేమ యుద్భవించి యభివృద్ధి గాంచుచుండెను. ఆప్రేమ పవిత్రమయినది. వారిరువురును అవిచ్ఛిన్నప్రేమపాశబద్ధులై యొకరి నొకరు గట్టిగఁ దిలకించుచుండిరి. అయినను నాయువకునిఘోటకము మాత్రము రాజవీధి నడయాడుచునే యుండెను.

ఆయశ్వము క్రమక్రమముగ నాకుటీరమును సమీపించి యా గుమ్మముకడ నాగెను. వెంటనే యాయువతి మందగమనంబున నాతని సమీపించెను. వెంటనే యాయువకుఁ డామెను లేవనెత్తి గుఱ్ఱముపైఁ గూర్చుండఁ బెట్టుకొనెను. తనవాహనమును కోలతో నొకదెబ్బ కొట్టి నడిపించెను. ఆయశ్వము తనయజమానుని మనోద్దేశ మెఱింగినదానివలెనే వెంటనే రయంబున కుటీరమును విడిచి సుమారొక మైలుదూర

మేగెను. అట నా యువకుఁడు గుఱ్ఱముడిగ్గి యాయువతిని గూడ క్రిందకు దింపెను.

వా రిరువురును నాసమీపమందలి యొక పలకరాతికడ కరిగి దానిపై గూర్చుండిరి. దివాకరుని కిరణములు ప్రేమమయ స్వరూపులపై బ్రసరించుచు వారిముఖములకు వింతలావణ్యమును చేకూర్చుచుండెను. ఆచుట్టుపట్ల చెట్లు చేమ లేమియు లేవు. అది యంతయు శిలామయ ప్రదేశము—ఒక చిన్నగుట్ట. వా రిరువురును నాగుట్టపై నొకపలకరాతిపై గూర్చుండి యిట్లు సంభాషింపసాగిరి.

యువకుఁడు—మల్లికా! నీ వినీలకుంతలకాంతులు నాహృదయము ననాయాసముగ నాకర్షించినవి సుమా!

మల్లి—మనోహరా! అవి యథార్థమే యగునేని నే నెంతయు ధన్యురాలను.

యువ—నీ కీసందేహ మేల కలుగవలెను?

మల్లి—సందేహమా! నాహీనకులజననము నాయీయానందము నాటంకపఱచు నేమో యని భీతి గల్గుచున్నది.

యువ—వెఱ్ఱిదానా! కులము!—కుల మెట్లు వచ్చినది? మానవుల ప్రవర్తనాభేదమువలననే కులము లేర్పడినవి. భగవంతునిదృష్టికి కులభేదము లేదుగదా!

మల్లి—కావచ్చును. కాని, నన్ను ప్రేమించినచో మిమ్మందరును దొమ్మరిపిల్ల మగడని హేళన చేయుదురుగదా! ఈవిషయము మీతలిదండ్రు లెరింగినచో నాకతంబున మీరు గృహత్యాగులు కావలసి వచ్చునేమో!

యువ—గృహత్యాగమే కాదు—ప్రాణాపాయస్థితి కలిగినను—మల్లికా—నిను విడచుట కీశ్యామలనా వంగీకరింపదని తెలిసికొనుము—పవిత్ర ప్రణయప్రవాహమును మతములే—యాకట్ట జాలినప్పుడు, కులము లాటంకము గలిగించునా? కల్ల.

మల్లి—అట్టి దృఢమనస్కత మీకుఁ గలిగిననో నేను నిజముగ ధన్యురాండ్రలో ధన్యురాలను, కాని,—

యువ—సందేహ మేమియు వలదు. నిశ్చలమైన నావిశాలహృదయమున నీ కగ్రస్థాన మొసంగితిని. ఇయ్యది నామనోనిశ్చయము—సూర్యచంద్రులు పంచభూతముల నాకీ చెప్పుచుంటిని. నిన్ను దక్క యన్య స్త్రీని నాకు మాతగనే భావింతును. నాసంపూర్ణప్రేమపై నీకు నింతకు సర్వాధికార మొసంగితిని.

మల్లిక మాటాడ లేదు. శ్యామలరావు ప్రతిజ్ఞ యామెను లజ్జాసాగరమున ముంచివేసెను. అప్పటి కొకటి రెండుమారులు మాత్రమే తిలకించిన శ్యామలరావుతో నంతచనవుగ—చనవు గాదు—అధికారసూచకముగ సంభాషించినందుల కామె యవివేకము నామెయే నిందించుకొనెను. అవనతశిరస్కయై కూరుచుండి యౌవనముద్రాముద్రితయై యున్న మల్లికను గాంచి శ్యామలరావు ఊరకుండఁజాలక, "మల్లికా! మాటాడవేమి? నాప్రేమను నిరాకరింప నెంచితివా?" యనెను. ఆమాట లామె కాందోళనము గలిగించెను. కాని మౌనము వహించుటచే శ్యామలరావు హృదయ మాందోళన మందుచున్నదని యామె తెలిసికొనెను.

"మనోహరా! [illegible] సుజనగు నను—యనురాగసముద్రులు సద్వంశసంజాతులు [illegible]సంపన్నులు—నగుమీయనుగ్రహమునకు పాత్రురాల నగుచుండ, [illegible] లభించనున్న బ్రహ్మానందమును నిరసించివిరమ్మల్లోనరించుచున్న [illegible]చే [illegible] నగుచు, నా జీవితమును నిరంతరదుఃఖభాజన మొనర్చుకొందునా? [illegible] మోకాలొడ్డుదునా? నాయట్టి నీచురాలికి మీయటువంటి భర్త లభించుట యదృష్టము కాదా? చేయిచేతుల నట్టి సౌఖ్యమును మానుకొందునా?"

"ధన్యుఁడను మల్లికా! ఇదిగో! నాయనురాగచిహ్నముగ నీవజ్ర పుటుంగరమును స్వీకరించి ధరింపుము. ఈయుంగర మెట్లు నీవ్రేలికి హత్తుకొని యుండునో యట్లె నాహృదయముకూడ నీయందే హత్తికొని యుండునుసుమా!" అని పలుకుచు శ్యామలరావు తనవ్రేలినున్న యుంగరమును తీసి, మల్లికకరమును గ్రహించి యనామికవ్రేలికి తొడిగెను. వెంటనే వారిరువు రొకరినొకరు కౌగిలించుకొనిరి. ఆసంతోషసమయమున వారియానంద మినుమడింపఁ గోయిలలు శ్రావ్యముగ కూయసాగెను. ఆయదను నరసి పూవిలుకాడు తనపుష్పశరంబుల నాయిరువుపై బ్రయోగించి విజయుఁ డయ్యెను.

ఒండొరులయాలింగనాభాగ్యసుఖానందము ననుభవించుచు వారెంతకాలము గడపిరో యిరువురును గూడ నెరుంగరు. ఉదయము పదిగంటలు దాటిపోయెను. శ్యామలరావు మల్లికచేయి పట్టుకొని "మల్లికా! ఇంటికి పోవుదమా?" అనెను. మల్లిక యంగీకారసూచకముగ తల నూపెను. వారిరువురును మగల ఘోటకమును సమీపించి దాని నధిరోహించిరి. అచిరకాలములోనే వారిరువురును పటకుటీరము కడ కరుదెంచిరి. శ్యామలరావు మల్లిక నట డించి యటఁ గదలి తృటిలో నదృశ్యుఁ డయ్యెను.

శ్యామలరావు తనదృష్టిపథమునుండి దాటిపోయినంత నామె యాగృహమునఁ బ్రవేశించెను. సావడిలో నడుగిడినంత యొకమనుజుఁడు, "మల్లికా! ఇంతయాలస్యమయిన దేమి? వీరమల్లు వచ్చువేళ యైనది. ఆతఁ డీసరికే వచ్చియున్నచో నేమయియుండును?" అనెను.

మల్లిక యించుక భీతి నొందెను. "వెంకోజీ! మన్నింపుము. ఈ నాఁ డాలస్యమే యైనది."

"నీ వాపురుషునితో సంభాషించుచున్నట్లు వీరమల్లు దేమాత్ర మెరింగినను బ్రమాదము సంభవించును. వాఁడు నాయజమానియే

మైనను వానిక్రియలు నాకు హృదయకంటకములుగ నుండెను. కర్మబద్ధుండనై యుల్లాసము నటింపవలసి వచ్చెను,"

"తాతా! నీ వెక్కడకైనఁ బారిపోకూడదా?"

"నాయొక్క ప్రాణములు దుర్మార్గుని చేతులలో నున్నవి. వానిని నిరసించి నే నప్పుడే శరీరమును విడచినచో నీవిశాలప్రపంచకంబున నామమాత్రావశిష్టుండ నయ్యెదను."

"ఏ మగుదువు?"

"తల్లీ! నాచరిత్రము కడునీచమైనది. నా దుష్కృత్యాలని దీపించుటకు లేదు. నా డొనరించు సాహసకృత్యములు పచ్చిమాంసమును భుజించుటకున్నను చేయఁజాలరు నీవు శ్యామలరావుతో సఖ్యము లందు బాతఁ జరిగించినచో నిన్ను కఠినతమమైన శిక్షకు లోను గావించును. మల్లికా! నిజము చెప్పుచున్నాను. నిర్దయాస్వభావుఁడగు శ్యామలరావు నిష్ఠురవిక్రమునకు ఘాతుకాచారులైనవారలకు నామది నెంత సంతాపించుచుండెనో— యీరహస్యము వెల్లడియైన నావీరమల్లువలన నీకుఁ గలుగఁబోవు ఘోరయాతనలంజూడఁ దలంచుకొన్నచో—నంతకు వేయిమడుంగులు పశ్చాత్తాప ముదయించుచున్నది."

వెంకోజీపలుకులు మల్లికకు హృదయసంతాప మొదవించెను. అంతవఱకు నామె వీరమల్లు సన్మార్గుఁడని తలంచెనుగాని, సన్మార్గుల హింసించువాఁడని తెలసికొనఁజాలకపోయెను. తనయం దాతఁడు చూపుచున్న యనురాగమే యీయపోహకుఁ గారణము.

ఇప్పు డామెకు మఱియొక విచార మంకురించెను. తాను— దుర్మార్గుఁడును, పరహింసాపరాయణుఁడును నగు వీరమల్లు కుమార్తెయని యెఱింగినచో శ్యామలరావు తన్ను ద్వేషించు నేమోయని యూమె భీతిల్ల సాగెను. "అక్కటా! నే నెంత దురదృష్టవంతురాలను! హీనకులజ నగుటయే నాసౌఖ్యమున కంతరాయము గల్గించు ననుకొంటిని. కాని,

యిప్పుడు నాజనకుని దుర్మార్గమొకటి నాభవిష్యత్సౌఖ్యమున కాటంకమగుచున్నది. దైవమా! నీ వెంతనిర్దయాత్ముఁడవు! నన్నీ నీచకులంబున బుట్టించినందులకు నాకు నీచకులస్థునిపై యనురాగ ముదయింపఁ జేయక, యున్నతవంశసంజాతునిపై నేల భ్రాంతి గొలిపించుచుంటివి? భక్తాభీష్టప్రదాయకుఁ డవుగదా! నీభక్తపోషకత్వ మే మయ్యెను? అయ్యో! దురంతచింతాసమన్వితంబగు యీజీవములు భరించుటకంటె మరణించుటమేలు." అని వాపోవుచు మల్లిక విచారక్రాంతయై యొక గదిలోఁ జేరి, యందున్న నులకమంచముపై బడి యేడ్చుచుండెను.

ఇంతలో వీరమల్లు వచ్చి 'మల్లికా' యని పిలచెను. ఆపిలుపు భీషణవజ్రఘాతమువలె నామెహృదయమున నాటిపోయెను. నిరంతరమును ప్రేమరసమును జాలుకాడుచుండు నాతనిపిలుపు నే డేలనో కాఠిన్యతఁ బూనినట్లు మల్లికకు దోఁచెను. ఆమె యట్లాలోచించుచుండగనే వీరమల్లు యాగదిలో ప్రవేశించెను. దుఃఖార్తయై, బాష్పపూరితలోచనయై పరుండియున్న మల్లికను గాంచి యాతఁడు నిశ్చేష్టుఁ డయ్యెను. ఆమెదరి కరిగి, "మల్లికా! ఏల యిట్లు విలపించుచుంటివి? నిన్నెవ్వరైన నేమేని ననిరా? నీమనసు నొప్పించినవాఁ డెవఁడు? నీవే నా సర్వస్వ మని తలంచి నిన్ను నాప్రాణాధిక్యముకన్న నెక్కుడుగాఁ దలఁచుచుంటిని. నాపోషణమందున్నంతకాలమును నీపై కన్నెత్తి చూడ నానిటలాక్షునికైనను వశము కానేరదు. చెప్పుము. నిన్నవమానించి నీహృదయశాంతికి భంగము కలిగించిన యా దురాత్ముఁ డెవ్వఁడు? వాని నిప్పుడే నాసిశితకరవాలధారల కాహుతి యొసరించి నీహృదయమునకు శాంతి యొసఁగూర్చెదను." అని గంభీరోపన్యాస మొనరించుచున్న వీరమల్లుఁగాంచి మల్లికయేమి చెప్పుటకును దోఁచక యెట్టకేలకు "ఏమియులేదు. నాకుఁ గడుపులో నేమో బాధగ నున్నది. ఇంచుక యల్లపురస మొసఁగుము."

వీరమల్లుఁ డామె చెప్పినది సత్యమని నమ్మి వెంటనే యాగది వీడెను. అప్పుడు గది వీడుటతో నామెహృదయవేదనగూడ కొంతవఱ కామెను వీడెను.

మల్లిక కర్తవ్యమునుగూర్చి తర్కించుకొనసాగెను. తా నొక పరహింసాపరాయణుని కుమార్తెనని యెఱింగించి శ్యామలరావు ప్రేమ నర్థించుటయా? లేక నాతని కావిషయము నెఱుక పఱుపకుండుటయా? చాలసే పాలోచించెను. రెండవది యసాధ్యకార్యమనియు, నెన్నటికయిన నామె జన్మవృత్తాంతము బయలుపడక మానదనియు, నందువలనఁ దాను మోసకత్తె యని యాతఁ డెఱుఁగుననియుఁ దలంచెను. అందుచే నిప్పుడే యాతని కావిషయ మెఱింగించుట లెస్సయని నిశ్చయించుకొనెను. తననిష్కల్మషహృదయమునకు మెచ్చుకొని శ్యామలరావు తన్నుఁ జేఁబట్టిన సరియే. లేకున్న నాత్మహత్య యొనర్చుకొనవలయునని నిశ్చయించుకొనెను.



రెండవ ప్రకరణము.

———:0:———

పాఠకులారా! మన మొకపరి శ్యామలరావుగృహమున కరిగి యాతని స్థితిగతు లరసి వత్తము.

శ్యామలరావు నివాసము పోలవరము. అతని తల్లిదండ్రులు జీవించియే యుండిరి. శ్యామలరావు తండ్రి విశ్వనాథరావు తల్లి సుశీల. శ్యామలరావా దంపతుల కేకపుత్రుఁడు. ఇరువదియైదువత్సరముల వాఁడయ్యును నాతఁ డింకను చిన్నవాఁడువలెను తలిదండ్రులయాజ్ఞ నిరసించి యెఱుంగఁడు. ఆతనివినయమువలన విద్యయు, విద్యవలన నైశ్వర్యమును, నైశ్వర్యమువలన సౌందర్యమును వన్నెకుఁ దేఁబడి యాతని నానగరవాసుల నిస్తులానురాగగౌరవములకుఁ బాత్రునిఁ గావించినవి.

శ్యామలరావు గౌరవర్ణశరీరుఁడు. ఆజానుబాహుఁడు. ఆతని కురు లుంగరములు చుట్టుకొని యాకర్ణాంతము వ్యాపించి యాతని ప్రశాంత వదనమునకు నూతనశోభ కలిగించుచుండెను. ఆతఁడు బి. యె. పరీక్షయందు ఉత్తీర్ణుఁ డయ్యెను. విద్య పూర్తియగువఱకు నాతఁడు వివాహ మాడ రాదని దృఢనిశ్చయుఁ డగుటచేతను, యీసంవత్సరమే యాతఁడు యం. బి. అండ్. బి. యస్. పరీక్ష నైదవసంవత్సరము ముగుట చేతను నాతఁ డింకను పెండ్లి గావించుకొనలేదు. పెండ్లిమాట యటుండఁ దనతోడి విద్యార్థినులలో నొకర్తె యాతని ప్రేమభిక్ష నర్థించినను యాతని నిర్మలపవిత్రవిశాలహృదయమున నెవ్వారికినిఁ దావొసంగలేదు. అందులకుఁ గారణ మాతఁడే యెఱుంగఁడు.

పరీక్షలు పూర్తియైన వెంటనే యాతఁడు మదరాసునుండి జన్మభూమియగు పోలవరము చేరుకొనెను. కుమారునిరాక గాంచి తలిదండ్రు లానందించిరి. శ్యామలరావు గృహమునఁ గాలిడినది మొద

లాతనిజనకుఁడు కార్యభార మంతయు నాతనిభుజములపై నుంచి యిం చుకవిశ్రాంతి గైకొనుచుండెను. శ్యామలరావుకూడ ప్రతివిషయము నను తండ్రిసలహా గైకొనుచుండెను.

శ్యామలరావు పోలవరము చేరిన యొకనెలకుఁ గొందరు గారడి వాండ్లాగ్రామము చేరిరి. ఆగ్రామమున కెల్ల విశ్వనాథరావుగారే ధనికుఁ డగుటచేతను, పలుకుఁబడి గలవాఁడగుటచేతను యాగారడి వాండ్రు విశ్వనాథరావుగారి సౌధముముందటనే యాట ప్రారంభించిరి. గ్రామమునందలి పెద్దపెద్దలందరును వచ్చి విశ్వనాథరావుగారిచే నేర్ప ఱుపఁబడిన యాసనములపై వారియరుగుమీఁదనే కూర్చుండి యాగార డివాండ్రు ప్రదర్శించుచున్న యపూర్వవిద్యాకౌశల్యమున కచ్చెరు వందసాగిరి. శ్యామలరావుకూడ నుచితవేషధారియై యాపెద్దమను ష్యుల మధ్య నాసీనుఁ డయ్యెను కాని, యాతనిదృష్టి యాటపై లేదు. ఆగారడిగుంపుమధ్య విరిలకుంతలయు, సర్వాంగసుందరియు నగు నొక యువతి యుండెను. ఆమె తనముఖమునందర్ధభాగము వస్త్రాభ్యంతర మున మఱుగుపఱచుకొనినను యావదనలావణ్యముమాత్రము సర్వ జనాకర్షణీయముగ నొప్పుచుండెను. ఆమె లోకాతీతసౌందర్యము శ్యామలరావు పవిత్రహృదయము నాకర్షించెను.

ఆగారడివాండ్రు యాటను ముగించిరి కడపట నాగుంపున కధి కారి మధ్యకు వచ్చి విశ్వనాథరావుగారిని, తదితరపెద్దమనుష్యులను నవలోకించి, "ప్రభూ! మావిద్యాచాతుర్య మంతయుఁ జూపితిమి. కాని గుఱ్ఱపుస్వారిమాత్రము మిగిలియున్నది. పదునాల్గువత్సరములు బాలిక గుఱ్ఱముపై గావించు ప్రదర్శనము లాశ్చర్యకరములు. ప్రభు వువా రనుజ్ఞ యొసంగినచో చూపెదము," అనెను.

విశ్వనాథరావు వారు చూపిన చిత్రములతోనే సంతుష్టి నందు టచే నపాయకరమగు గుఱ్ఱపుస్వారి దిలకించుటయందు శ్రద్ధ వహింప

లేదు. కాని యటఁ జేరిన పెద్దమనుజుల కా స్త్రీసాహసకృత్యములం గాంచి యానందింపవలయునని యుత్సాహముతో నదరింప వారందర నేకగ్రీవముగ నందుల కామోదించిరి. అమితసౌందర్యము చేతనే యువకులహృదయములఁ జూరగొనఁజాలు నా స్త్రీ యౌవనవిలసితయగుటయే యశ్వవిద్యాప్రవీణురాలని యెరుగుట వలన శ్యామలరావు హృదయము మరింత మానసంచలనపరిపూర్ణ మయ్యెను "ఆహా! సౌందర్యము! విద్య, జాత్యమతభేదములఁ బరిగణింపవుగదా" యనిమాత్రము శ్యామలరావు తనహృదయగతంబున ననుకొనెను.

గుంపునాయకుఁడు వర్తులాకారముగ గుమిగూడి ప్రదర్శనంబుల దిలకించుచున్న జనసమూహము నాబాలిక కిరుప్రక్కల నిలువఁబడునట్లు గావించెను. ఆరోడ్డున సుమారు రెండుఫర్లాంగుల వరకు నిరువైపుల సంకరలు, మలుపులు లేక నిదానముగ నుండెను. గుఱ్ఱపుస్వారి ప్రదర్శించు నాబాలిక తనమేలిముసుగును తీసివేసి లేచి నిలుచుంబడెను. రెండడుగులు ముందునకు వచ్చి విశ్వనాథరావుగారి యరుగుమీఁద గూర్చుండిన వారి నందఱ నొక్కపరి తిలకించెను. ఆసమయముననే యామె శ్యామలరావు ప్రేమపరిపూర్ణదృష్టులఁ గనుఁగొనెను. ముగ్ధయగుట నామె హృదయ మాతనిచే నపహరింపఁబడినను ఆసమయమున నామె తెలిసికొనఁజాలకపోయెను. ఆయువతి వారందఱకు వినయంబున శిరము వంచి నమస్కరించి నిలువఁబడెను. ఆమె ధరించిన రబ్బరుషరాయి, రబ్బరుబనీను, మొలనున్న బెల్టునుండి వ్రేలాడుచున్న నిశితకరవాలము శ్యామలరాయాదులకు ఝాన్సీ లక్ష్మీబాయి, వీరపద్మిని మున్నగు హైందవ వీరనారీవతంసముల స్ఫురణ గల్గించి వి. ఆమె ప్రత్యవయవమును తీర్చి దిద్దిన ట్లున్నవి.

తృటికాలములో నొకపురుషుఁ డొకఘోటకమును దెచ్చి యా స్త్రీముందు నిలిపెను. ఆయశ్వ మాతరుణికంటె రెండురెట్లు ఎత్తుగ

నుండెను. ఆగుఱ్ఱమును, దానిపై స్వారిచేయ సిద్ధపడుచున్న యాయువతినిఁ గాంచి పామరులే గాదు—విద్యాధికులై విశ్వనాథరావుగారి యరుగుపై నుపవిష్టులైయున్న పెద్దమనుజులుకూడ నాశ్చర్యచకితులైరి. మహారాజాధిరాజులును, మేటివీరులును ఆరోహింపఁదగిన యానస్వాలక్షణలక్షితమైన గుఱ్ఱమును ఆబాలిక యెక్కి స్వారిచేయుట సంభవమని వారందఱు అనుకొనుచుండిరి. రెప్పవాల్పక వారందఱు నామెవంకనే తిలకించుచుండిరి.

ఆయువతి తనగురుండగు గుంపునాయకునకు నమస్కరించి యొక్కయుదుటున లంఘించి యాఘోటకముపై నధిష్ఠించెను. ఆహా! యశ్వారోహిణియై యాయువతి గంభీర ప్రశాంత మందస్మితవదనము నందలి యపూర్వమహత్వ మాప్రేక్షకు లెల్ల నిశ్చేష్టులఁ గావించెను. ఆమె మెల్లగ నాగుఱ్ఱముతలపై వ్రాలి దానిచెవిలో నేమేమియో తెలిపెను. తోడనే యాహయము మోకరిల్లి తల వంకిచి విశ్వనాథరావుగారి గృహాభిముఖముగ నిలిచి ముందుకాళ్ళు రెండింటిని చాచి నమస్కరించెను.

తరువాత నామె తనచేతనున్న సన్నని త్రాటిచే నాహయము నొక్కదెబ్బ కొట్టెను. ఆహయము నడక నారంభించెను. ఆగుఱ్ఱముపై నామె చూపినవిద్యలు లోకాతీతములు. ప్రేక్షకులు భయసంభ్రమాశ్చర్యానందంబుల మునింగి తేలిరి.

ఆట నాపుచేసి యాగుంపునాయకుఁ డొకపళ్ళెమును గైకొని యాప్రేక్షకుల సందడిని యాచింపఁ దొడఁగెను. అచ్చట నిలిచిన వారి కేమయిన నీయవలసివచ్చునని వారందఱు నొక్కొక్కరే వెడలిపోసాగిరి. నాయకుఁ డది గాంచి చేతనున్న పళ్ళెరంబును క్రిందఁ బారవైచి, 'అయ్యలారా! వెడలిపోకుఁడు. నేను మిమ్మెవ్వరిని పీడింపను. సంతోష పూర్వకముగ మీరొసంగు లోష్టకణమే నాకుఁ బదివేలు. ఈవిద్యల

నాటకశాలయందు ప్రవర్తించుచు నర్తకులను పేరు పెట్టుకొనినచో నేనీసరికి కొన్నిలక్షలార్జించే యుందును. కాని నాకు ధనము ప్రధానము కాదు. మనదేశ మనాదినుండియు విద్యలను కళలకును స్థానమై యొప్పుచున్నది. కాని యాకళలకుఁ దగిన పోషకులు లేకపోవుటచే విద్య లు క్రమక్రమముగ నశించినవి. మనదేశీయుల యశ్రద్ధ, విద్యలయందలి నిరసనభావము నిజముగ దుఃఖభాజకము.” అని పలికెను. ఆపలుకుల కాప్రేక్షకు లందరును లజ్జితులై యతనియెదుటనే పొద్దుపైఁ బరువ బడిన బట్టపై నెవరికి తోచినది వారు విసరి వెడలిపోయిరి. ప్రేక్షకు లందరును వెడలిపోయిన పిదప నాయకుఁ డానాణెముల నన్నిటిని ప్రోగు చేసికొని పళ్ళెములో పోసికొని విశ్వనాథరావుగారి యెదురుగుపై కూరు చుండిన పెద్దమనుష్యు కడ కరుదెంచెను. వారందరును నాలుగొక రూపాయయు నొసంగిరి. విశ్వనాథరావుగారి కుమారుఁడు శ్యామరావు పదిరూపాయిల నొక తాంబూలముఁ బెట్టి యానాయకున కొసంగెను. ఆనాయకుఁ డానందించి తనసామానుల నన్నిఁటిని బట్టుచుకొని వెడలి పోయెను.

పాఠకులారా! ఆనాయకుఁడే వీరమల్లుఁ డనియు నాట్యప్రదర్శన గావించిన యువతి మల్లికయనియు, మేము ప్రత్యేకించి చెప్పకుండగనే మీరూ హింపఁగలరని మాయుద్దేశము. ఆనాఁ డాయువతీయువకు లన్యోన్యావ లోకనము గావించుకొని నప్పటినుండి యొకరి నొకరు ప్రేమించుకొన నగిరి. వారిహృదయంబుల నాటుకొనిన ప్రేమబీజము స్థిరముగ నాటు కొని పెరిగి పెద్దదై పోయెను. మల్లిక యట్టియపూర్వసౌభాగ్యవతి, యుత్త మవంశమున జాతుఁడైన జేఁ బట్టగలుగు టసంభవమని తలంచుటచేతను. హీనకులజ—యెంతటి విద్యావతియైనను, నెంతసౌందర్యవతియైనను యామెను పెండ్లాడ వాలెనని స్నేహితులు బంధువులును గూడ యంగీక రింపరని తలంచి శ్యామరావును వారిహృదయానుభవము లోలోపలో

నొకరైన వెల్లడించుకొనలేదు. కాని వారివారిముఖంబులమాత్రి మనోవ్యాకులతకాంక్షచే పరితపించుచునే యుండెను. ఆతీరుననే మరియొక నెలదినములు గడచిపోయినవి.

అగుంపుతో వీరమ్మల్లు నగరబహిర్భాగమున చిన్నచిన్న డేరాలు వేసికొని కొన్నిదినంబులుండెను. ప్రతిదినంబును శ్యామలరావు గుడారములకు జని యాయువతి నొక్కపరి వీక్షింపవలయునని తలంచుచుండెనే గాని యెవ్వరైన గాంచి తలిదండ్రులకెఱిగింతురేమో యనుభయంబున సాహసింపలేకపోయెను. ఆహా! శ్యామలరావు వినయసంపత్తి! పాతికవత్సరముల ప్రాయమువాడైన, యధికవిద్యాసంపన్నుడైయుండియు నాతడు తలిదండ్రుల యాజ్ఞాబద్ధుడగుట యాశ్చర్యకరము గదా! నవీనయువకులు పదివత్సరములు నిండకుండగనే తలిదండ్రులను ధిక్కరింతురు. సర్వస్వతంత్రులగుదురు.

శ్యామలరావు మల్లికారూపదర్శనలాలసుడై తనయభిలాష తనహృదయముననే యడంచుకొని క్రుమిలిపోసాగెను. ఎట్టకేలకొక దినంబున నాతడు సాహసించి తనయశ్వము నధిరోహించి పురమును వదలి గారడివాండ్రున్నవైపు బోయెను. ఊరు విడచి మైలుదూరమేగునరికి యాతని కొకపూరిటిల్లు మాత్రమే కానుపించెను. అచటకరిగి యాయువతివిషయ మెవ్వరి నడుగవలయును! ఎవరి నడిగిన నేమి ప్రమాదము వచ్చునో యని సంకోచింపదొడంగెను. ఆగృహప్రాంతమున గల యొకవటవృక్షచ్ఛాయను తనయశ్వము డిగ్గి, యావృక్షచ్ఛాయను గూర్చుండి యాలోచనానిమగ్నుడయ్యెను.

ఇంతలో నాగృహమునుండి యొకవ్యక్తి యరుదెంచెను. ఆవ్యక్తి వెంకోజీయని మేము వేరుగ వ్రాయ నక్కరలేదు. నిజముగ నాసమయమున వెంకోజీ యరుదెంచుటకూడ శ్యామలరావదృష్టమే యనితలంపనగును. వెంకోజీ యనురాగసముద్రుడు. మీదుమిక్కిలి మల్లిక

భావిజీవితమును సౌఖ్యపరచవలయునని లాలాడింపఁదగు యన్ని మాలోచిం చువారిలో వెంకోజీ యగ్రగణ్యుఁడు.

వెంకోజీ మెల్లగ శ్యామలరావును సమీపించి "బాబూ! మీ పేరేమి?" యని ప్రశ్నించెను.

"ఓయీ! నా పేరు శ్యామలరా వందురు. మీగుంపువా రంద రెచ్చట కేగిరి?"

"గుంపువాళ్ళందరును తాళ్ళపూడిలో నున్నారు. మానాయకుఁ డగు వీరమల్లు యొక్కఁడే యీగృహమున నున్నాఁడు."

"అతఁడిప్పు డింట నున్నాడా?"

'లేదు. కానిక్షమింపుఁడు. మీరునచ్చినపని యెఱుంగవచ్చునా?'

శ్యామలరా విచుక సందేహింప సాగెను.

"శ్యామలరావుగారూ! సందేహింపవలదు. మీయుద్దేశము నే నెఱుంగుదును. మీ రెవ్వరికొఱ కిటకు వచ్చియుండిరో యావ్యక్తి కోరికమీఁదనే నేను మీకడ కరుచెంచితిని. దానికిఁ సాయముచేయుఁడు. మీ రావ్యక్తితో యథేచ్ఛగ సంభాషింపవచ్చును. కాని—ఒక్క విష యము జ్ఞప్తియం దుంచుకొనుఁడు. మీ రెప్పుడును వీరమల్లు యింట నుండుసమయమున మాత్రము రావలదు. మీయిరువురిసమాగమమును యాతని కాగ్రహము గలిగించును. భవదనురాగపాత్రురాలైన మా మల్లిక ధన్యురాలు."

వెంకోజీవచనములు శ్యామలరావున కుత్సాహ ముదయింపఁ జేసినవి. అతఁడు వెంటనే లేచి, "ఓయీ! నీయుపకారమున కెంతయుఁ గృతజ్ఞుఁడను ఇదిగో. యీబహుమానము స్వీకరింపుము" అని పలు కుచు తనజేబులోనుండి నైదురూప్యములనోటును తీసి యాతని కొసంగి యాగృహంబునఁ బ్రవేశించెను.

శ్యామలరావు తనతలిదండ్రుల కెఱింగింపకుండ నిలు వీడుటయు, తండ్రియనుజ్ఞఁ బడయకుండ ద్రవ్యమును వెచ్చించుటయు నదియే మొదటిసారి.

కొంతసే పాతఁడు బాలికతో సంభాషించి యావలకు వచ్చెను. అంతవఱకును వెంకోజీ యాతనిగుఱ్ఱము వద్దనే నిలచియుండెను. శ్యామలరావు వచ్చినంతనే వెంకోజీ యాతనికి వినయముగ నమస్కరించెను. శ్యామలరావు చిరునగవుతో, "వెంకోజీ! నీయుపకారమున కెంతయుఁ గృతజ్ఞుఁడను. నన్నుమాత్రము మఱవకుము. శీఘ్రముగనే వచ్చెదను." అని పలికి గుఱ్ఱము నెక్కి యిలు చేరెను.

తాను గృహమును చేరునరికి తండ్రి యరుగుపైఁ గుర్చీలో కూర్చుండెను. కుమారునిఁ గాంచి, "నాయనా! గుఱ్ఱముపై నెక్కడకు వెళ్ళితివి?".

గద్గదస్వరముతో నాతఁడు "ఇక్కడ కాదు వెడలితిని" అనెను శ్యామలరావు అసత్యమాడుట కదియే మొదటిసారి. ఆహా! ప్రణయ మెంతచెడ్డది? పాపపుణ్యవిచక్షణ గావింప నీయదు. యుక్తాయుక్త పరిజ్ఞానము నెరయ నీయదు. తలిదండ్రుల యాజ్ఞలఁ దృణప్రాయముగ జేయును. అందుచేతనే సృష్టియందు మహత్తరశక్తి గలది ప్రేమ యని పెద్దలు చెప్పుదురు. దానితో సాటియగు పదార్థ మేదియు గాన్పించదు. మానవుఁడు ప్రేమకొఱకు సమస్తసౌఖ్యములను, సకలబంధువులను గూడ విడనాడుటకు వెనుదీయఁడు. కడకు ప్రాణములను గడ్డిపోచ యట్లెంచి యాత్మబలి గావించును. పురుషులే కాదు. స్త్రీలు కూడ మనోనాయకమ్ములఁ బ్రేమించిన పురుషుని వివాహ మాడుటకు ప్రాణత్యాగమునైనఁ గావించుకొన సిద్ధమగుట స్వభావ సిద్ధము. అయ్యది సృష్టిరహస్యములలో నొకటి. ఆ ప్రేమయం దట్టిశక్తియే లేకున్నచో నీలోకమంతయు పాడువడిపోవును గదా!

ఆనాఁడుమొదలనుదిన ముదయమున నే శ్యామలరావు గుఱ్ఱమెక్కి పోయి మల్లికను కలసికొని సామోదో ముచ్చటించి తిరిగి వచ్చుచుండెడివాఁడు. పాఠకులారా! మనము మొదటిపరిచ్ఛేదమున చూచిన వ్యక్తులే మల్లికాశ్యామలరావు లనియు, నయ్యది వారి తృతీయసమాగమ మనియు నెఱింగియే యుందురు.

ఆనాఁడు వెంకోజీ మల్లికను హింసించువాఁడే నామమాత్రుఁడై మల్లికాశ్యామలరావులు కొంచెము మంచుముగనే విడిపోవుట కేర్పఱచు కొనిరి. ఆహా! వారినిశ్చలానురాగప్రవాహము నిరాటంకముగ పాఠకు యానందసాగరమున లీన మగుఁగాక!



మూడవ ప్రకరణము.

---:o:---

సృష్టియందలి ప్రతివ్యక్తియు కర్మబద్ధమని చెప్పకఁ తప్పదు. ఎనుబదినాలుగు లక్షల జీవరాసులును వారి,వారి కర్మానుగుణంబునఁ బుట్టుచు, పెరుగుచు, పూర్వజన్మసంచితప్రారబ్ధము ననుసరించి సుఖదుఃఖంబుల నందుచు, చచ్చుచుండును. చచ్చినవెంటనే యాజీవి యాజన్మమున నాచరించిన కర్మ క నుగుణముగ వేరొకబొందితో నుద్భవించుచుండును. అట్టిజీవరాసులలో నెల్ల నుత్తమమైనది మానవజన్మ.

మానవజన్మ మెత్తిన ప్రతివ్యక్తి పుత్రమిత్రకళత్రాదులవలన సుఖదుఃఖంబుల భార్య యెట్లు భాగస్థురా లగునో యట్లే యొకవ్యక్తి తనస్నేహితునికష్టసుఖంబుల భాగము పంచుకొని యాతఁ డనుభవించుచుండును. అట్టిభాగస్థుఁ డగువాఁడే స్నేహితుఁ డనబడును. కలియుగంబున నట్టిజ్ఞానసంపన్నులగు స్నేహితు లుండుట చాల యరుదు. భాగ్యవంతునికి స్నేహితులకు కొదువలేదు. కాని వారంద రాతనియైశ్వర్యమున మాత్రమే పాలు పంచుకొని, యావ్యక్తి ధనభ్రష్టుఁడై హీనస్థితిని బొందినపుఁ డొక్కరును యాతనిఁ జేరరు. అట్టివారికి మాత్రము మిత్రనామ మనర్హమని చెప్పక తప్పదు.

శ్యామలరావునకుగూడ స్నేహితులు చాలమంది కలరు. కాని, వారందరును యాతనియైశ్వర్యమునకు సంబంధించినవారే. అల్లుని సుఖదుఃఖంబుల శ్యామలరావుతో సమానభాగ మనుభవించువాఁడు లేకపోలేదు. శ్యామలరావున కట్టి నిక్కపుమిత్రుఁ డొక్కఁడుమాత్రమే గలఁడు. ఆతనిపేరు మోహనరావు.

మోహనరావు తలిదండ్రు లాతనిచిన్నతనముననే మరణించిరి. ఆతనికిఁ దదితరబంధుగు లెవ్వరును లేరు. తలిదండ్రులు మరణించు

నప్పటికి మోహనరావు వెనిమిదిసంవత్సరముల ప్రాయమువాఁడు. మోహనుని తలిదండ్రులు గతించినంతనే విశ్వనాథరావాతనిం జేరదీసి యాదరించెను. తనకొమరుఁడైన శ్యామలరావుతో సమానముగ నాతనిం గూడ బెంచుచు నిరువురను చదివింపఁ దొడంగెను. శ్యామలమోహనరావు లించుమించు సమానవయస్కులు. సమానరూపసంపన్నులు—సమానవివేకవినయ సంపన్నులు-ఏకోదరులకన్న నెక్కుడనురాగంబున నాయిరువురును గలసి పాఠశాల కేగునప్పుడు, మాహాత్మ్యకరుగునప్పుడు జూచినవారెల్ల వారిరువురును కవలపిల్లలని భ్రమించుచుందురు.

శ్యామలమోహనరావు లిరువురును విద్యనభ్యసించుచు బి. యె. పరీక్షయందు త్తీర్ణులైరి. విశ్వనాథరావు వారిరువురనోకేచోట కంపిన లాభములేదని శ్యామలరావును డాక్టరుపరీక్షకును, మోహనరావును యింజనీరుగు పరీక్షకును పంపెను. అందుచే నప్పుడుగూడ వారిరువురును కాలేజీ కరుగునప్పుడు దక్క తదితరకాలములందు దొంగవారుల నెడబాసి యుండరు.

శ్యామలరావు పరీక్షలు ముందు ముగిసినవి. మరియొక నెలకు గాని మోహనరావు పరీక్షలుప్రారంభింపబడవు. అయినను శ్యామలరావు మోహనరావును విడచి యొంటరిగ నుండఁజాలక తనపరీక్ష ముగిసిన పిదపఁగూడ మోహనరావుపరీక్షలు ముగియువఱకు శ్యామలరావు మదరాసులోనే యుండుటకు నిశ్చయించుకొనెను. కాని భగవానుఁడామిత్రులయన్యోన్యమైత్రి కించుక వ్యాఘాతము గలిగించెను. శ్యామలరావుపరీక్షలు ముగిసిన వారముదినములకే విశ్వనాథరావున కస్వస్థతగా నున్నదనియు, నందుచే వెంటనే రావలసిన దనియు, దంతి వచ్చెను. ఈవార్త నాలించి యామిత్రు లిరువు రమితముగ దుఃఖించిరి. తన్ను చిన్ననాటనుండి దయాదృష్టి నాదరించుచు తనయుభిన్న పేకంగా గాగణ భూతుఁడైన విశ్వనాథరావుగారిని జూడవలయునను నభిలాష పీడిం

చుచున్నను, పరీక్షాకాల మాసన్న మగుచుండుటచే, శ్యామలరావు పట్టుదలపై మోహనరావు మదరాసులోనే నిలచిపోవలసిన వాఁడయ్యెను. శ్యామలరావొక్కఁడే బయలుదేరి యిలు చేరెను.

మోహనరావు బొందెమాత్ర మలవాటుప్రకారము దినకృత్యములఁ గావించుచుండెను. అతనిప్రాణములుమాత్రము విశ్వనాథరావుగారి మీఁదనే నిలచిపోయెను. ఆపత్కాలమున నాతనియండ నుండఁజాలకపోతినిగదా యని మోహనరావు విచారించుచుండెను.

శ్యామలరావిలు చేరి తండ్రికి స్వయముగ శుశ్రూషము లొసంగ మొదలిడెను. ఆనాటి కానాఁడు విశ్వనాథుని వ్యాధి తగ్గసాగెను. శ్యామలరావు మాత్రము రెండుదినముల కొకపరి తండ్రిగారికి స్వస్థత గలుగుచున్న దనియు, భీతిల్లక పరీక్షలకు బాగుగ చదువుచుండవలసిన దనియు హెచ్చరించుచు మోహనున కుత్తరములు వ్రాయుచుండెను. శ్యామలరావింటికరుదెంచిన పదిదినములకే విశ్వనాథరావు వ్యాధి కుదిరినది. విశ్వనాథరావుగారు కార్యభార మంతయుఁ గుమారునిపై నిడి విశ్రాంతిఁ గైకొనుట కావ్యాధియే మూలకారణము. విశ్వనాథరావుగారి క్షేమవార్త నెరింగినపిదప మోహనరావు కొంత స్వస్థచిత్తుఁ డయ్యెను. కాని యాతనిఁ జూడవలయునను కోరికమాత్రము పోలేదు. అప్పటికి పదునైదుదినములు మాత్రమే పరీక్షాకాల మున్నది. ఎట్టులయిన నా పదునైదుదినము లోపిక వహించినచో పరీక్షలు ముగిసిననాటిరాత్రి మెయిలుమీఁదనే బయలుదేరవచ్చునని యాతఁడు నిశ్చయించుకొని మది కుదురు పఱచుకొనెను.

కాని మోహనరావు యాతురత నిష్ఫలమయ్యెను. వారిపరీక్షలు మరియొక నెలదినములు ముందునకు జరిగినవి. అందుచే మోహనరావు నాల్గుదినములు సెలవు తీసికొని విశ్వనాథరావుగారిని చూచుటకై పోలవరము వచ్చెను.

అప్పటికే శ్యామలరావు మల్లిక మనోజ్ఞరూపముగలదై పరితపించుచుండెను. మోహనరావు వచ్చినతోడనే తనహృదయభారమంతయు నాతని కెరింగించి యాతనిసహాయమున నామల్లికను చేపట్టవలయునని నిశ్చయించుకొని యాతనిరాకకై నిరీక్షించుచుండెను. మోహనరావు రాక కానందించెనుగాని యాతని పరీక్షలు నాల్గు దినములు వెనుకకు జరిగినవని విని యాతడు చింతించెను. మోహనరావు పరీక్షలు ముగించుకొని వచ్చుననియు, తనయత్నమున సహకారి యగుననియు పాపము శ్యామలరావు వుబ్బిపోయెను. కాని యాతని యుత్సాహము భగ్నమయ్యెను.

కుశలప్రశ్నానంతరము వారందరును భోజనములకు లేచిరి. భోజనసమయమున విశ్వనాథరావుగారు మెల్లగ "మోహన్! పరీక్షలు ముందుంచుకొని యమూల్యకాలమును ప్రయాణమున వ్యర్థము గావించుట బాగుగ లేదు." అనెను. ఆపలుకులు మోహనరావున కించుక కష్టముగ తోచెనుగాని యాతడు దానిని లెక్కింపక "తండ్రీ! భవద్దర్శనముకంటె నాకు వాంఛనీయమగు వస్తువు వేరొకటి గాన్పింపలేదు. మీరు వ్యాధిగ్రస్తులైతిరనువార్త నాలించినప్పుడే నాహృదయము చెదరిపోయెను. మీక్షేమవార్త నెరింగినపిదప కూడ నయ్యది కుదుటపడలేదు. ఒక్కపరి మిమ్ము దిలకించినగాని నాహృదయము ప్రశాంతము గాదనియు, చంచలహృదయుడనై నటనున్నచో పరీక్షలయందు కూడ నపజయము సంభవించుననియు భయపడి నాల్గు దినములు మాత్రమే సెలవు తీసికొని వచ్చితివి. మరల రేపటి మెయిలులో వెడలిపోవుదును. నాయీకృత్యము న్యాయసమ్మతము గాదని మీకుం దోచినయెడల నన్ను మన్నింతురుగాక" యనెను.

"కుమారా! మనమును కలతలపాలొనరింపకుము. నీవు వచ్చుట మంచిదే." అని మాత్రము పలికి యూరకుండెను. వారందరును భోజనములు ముగించిరి.

నాటిరాత్రి శ్యామలమోహనరావు లిరువురును డాబాపై చేరి యొకపర్యంకముమీదను కూరుచుండిరి. శ్యామలరావు తాను పోలవరము చేరిన క్షణముమొదలు నాటివరకును జరిగిన వన్నియు నెరింగించి, "మోహన్! ఈక్లిష్టసమయమున నాకు నీకంటె నాప్తులులేరు. మల్లిక హీనకులజ. ఆమెను పెండ్లియాడ నాన్నగా రంగీకరింపరు. వారికి వ్యతిరేకముగ నడుచుకొనుట నా కిష్టము లేదు. నానిరాకరణమును గాంచిన మల్లిక జీవింపదు ఇప్పుడేమి కర్తవ్యము?" అనెను.

మోహ—శ్యామలరావూ! నీవు చెప్పినమాటలు నాకు చాల యాశ్చర్యకరముగ నున్నవి. హీనకులయగు యువతి కట్టినిర్మలప్రేమ, యున్నతాశయములు, విశేషగుణసంపత్తి యలవడుట కష్టము. పోనీ! విద్యావతి యగుటచే గ్రంథజ్ఞానమువలన నట్టిలక్షణముల నలవరించుకొని యుండునని తలంతు మన్నను నామె నిరక్షరకుక్షియని నీవే చెప్పుచుంటివిగదా! అందుచే నామె జీవితమునందేదియో రహస్యముండక తప్పదు.

శ్యామ—నీమాటలు నా కేమియు బోధపడుట లేదు. ఆమెను పెండ్లాడినంగాని నాహృదయము పదిలపడదు. అప్పుడు కాని నీభావము బోధపడదు.

మోహ—ఆవిషయము నీవు చెప్పుటకు ముందుగనే నేను తెలిసికొంటిని. కాని నాదొక్కసలహా! ఒక్క నెల దినము లోపిక వహించినచో నేను వచ్చి నీకార్యము చక్కజేసెద. అంతవఱకీవిషయ మెవ్వరికిని యెఱింగింపకుము.

శ్యామలరావు మాటాడ లేకపోయెను. తనమిత్రుడును బహిఃప్రాణమును నగుమోహనరావు పలుకులందు విశ్వాస ముదయించెను. ఆతనిసాయము లేకుండ తా నేమియు నిర్వహింపజాలడనియు, మోహనరావు తలచుకొనినచో నెంతటిభయంకర క్లిష్టసమస్యలనైన

నవలీల విడగొట్టి దిగ్విజయము గాంచుననియు నాతఁడు సంపూర్ణముగ విశ్వసించి యుండెను. ఆవిశ్వాసమే యాతనిని మోహనరావురాకకొఱకు నిరీక్షింపఁ జేసినది. ఇప్పుడుగూడ నావిశ్వాసమే యాతనిహృదయమును మరికొంతకాలమువఱకుఁ బ్రశాంతము గావింపఁ జేయనున్నది.

ఆమిత్రులిరువురును మఱునాటి మధ్యాహ్నమువఱకు సంతోషముగ గడపిరి. మధ్యాహ్నభోజనములు ముగిసినపిదప మోహనరావు సుశీలావిశ్వనాథరావులను నమస్కరించి వారియాశీర్వాదములఁ బడసెను. శ్యామలరావును కౌగిలించుకొని యాతనికి మరల ధైర్యము గఱపి మోహనరావు పోలవరమును విడచి మదరాసునకు ప్రయాణోన్ముఖుఁ డయ్యెను.

మిత్రునిపోకడ శ్యామలరావునకు విచారదాయక మయ్యెను, తాను కంటఁ దడిపెట్టుట మోహనరావు యభివృద్ధికి భంగకరమని తలంచి శ్యామలరావు లేనిసంతోషమును దెచ్చిపెట్టుకొని మోహనరావును చాలవఱకు సాగనంపి వెనుదిరిగెను.

మఱునాఁ డుదయమున నాతఁడు యెప్పటియట్లు తనగుఱ్ఱముపై మల్లికను దర్శింపఁ బోయెను. ఆప్రదేశమును చేరుసరి కాతఁ డాశ్చర్యమందెను, హృదయము చలించిపోయెను శరీర మంతయు చెమటలు గ్రమ్మసాగెను. అవయవములు వడఁకసాఁగెను. అందులకుఁ గారణమేమో యూహించితిరా? పాఠకులారా! పరికింపుడు. శ్యామలరావు గతదినముదయమునఁ గాంచిన పటకుటీరము నేఁ డదృశ్యమయ్యెను. తనసౌఖ్యములకు తానమయిన దని యింతవరకు తలంచుచున్నయా ప్రదేశ మిప్పుడు శ్యామలరావునకు భయంకరమృత్యుగహ్వరముగ గాన్పించుచుండెను. తనప్రేమనివాసము మాయ మయ్యెను. వీరమల్లుఁ డాపటకుటీరమును పీకి పాఱవైచి మల్లికావెంకోజీల సహితముగ నా

ప్రదేశము వీడి యెందో యరిగెను. అతనిగమ్యస్థాన మెవ్వ రెరుంగుదురు? అనిర్దిష్టస్థానమున నాతఁ డెట్లు సంచరించినాఁడో నెరుంగఁగలఁడు?

విషాదస్వాంతుఁడై శ్యామలుఁడు నాపాప్రపంచమంతయు వెఱ్ఱివాని వలె పాదచారియై దిరుగాడుచుండెను. ఇంటికి మరలుట కాతనికి మన స్కరించుట లేదు. ఎంత యత్నించినను మల్లిక యెక్కడ కేగెనో తెలియుట లేదు.

"ఔరా! ఎంతమోసము జరిగినది. మల్లిక నాయెడ నిశ్చలానురాగముఁ బూనియున్నదని యెంచితిగాని యిట్లు తనపోకడ నా కెఱింగింపకుండగనే వెడలిపోవునని కలనైనఁ దలపోయ లేదు. ఇందుచేతనే గాబోలు స్త్రీబుద్ధి చంచలమైనదని బుధు లాడుదురు. అక్కటా! మల్లిక దృష్టిప్రసారములు మారునిత్తూపు లనుకొంటినిగాని నాలుకలని భావింప నైతిని. నిర్మలప్రేమరసపూరిత యనుకొంటిగాని యిట్లు పయోముఖవిషకుంభమై తనకపటనటనా ప్రవీణతవలన నను వంచించి యెడ బాయునని తలపోయఁ జాలనైతిని. మల్లికా! మల్లికా! నిజముగ నను వంచింప నెంచితివా? లేక మీప్రయాణము నీకుఁగూడ తెలియకుండ జరిగినదా? నే నే మని భావింపవలయును? నీపలుకులు, నీప్రవర్తనము ను నిజమయిన నాకొఱకు నీవును, నీకొఱకు నేనును బొందుసంతాపము వర్ణనాతీతముగదా. అని వాపోవుచు నాతఁడు దిరుగాడుచుండ నాకస్మికముద నొక్కచో నాతని కొకచీటి గానుపించెను. ఆచీటియ దేమి గలదో యెవ్వరు వ్రాసిరో తెలసికొనవలయునని యుత్సహించి శ్యామలరావాకాగితపుమడత గ్రహించి చూచెను. వానియం దిట్లున్నది.

"మనోహరా!

భగవంతుఁడు నిర్దయాత్ముఁడు. పవిత్రప్రేమ ప్రవాహమున కాటంకము గలిగింప నెంచుచుండెను. వీరిట్లు నిజముగ నా జనకుఁడని

యు నా ప్రేయస్వామి యనియు తలంచితినిగాని నాసౌఖ్యమున కంత రాయము గలిగించునని తలంపలేను. మా యుభయుల కస్మిక ప్రయాణము నకుఁ గారణ మేమో నే నెరుంగను. మా గమ్యస్థానముకూడ నే నెరుం గను. నా భావిజీవితసౌఖ్య మంతయు మీ చేతులలో నున్నది. మీ రెటు లైన నన్ను వెదకి యనుగ్రహింపకున్న నాకు మరణమే శరణ్యము. హీనకులజ నని తలంచి నిరసింపక యనుగ్రహింతు రని నమ్మియున్న మీ చరణదాసి.


మ ల్లి క."

ఆయుత్తరము చదువుసరికి శ్యామలరావు నేత్రముల వెంట నశ్రు కణంబులు రాలజొచ్చెను. అతిసహృదయుఁడు విచారభూయిష్ఠ మయ్యె ను. వీరమల్లు దుర్మార్గుఁడని వెంకోజీ నుడివిన పలుకులందలియదార్థ మిప్పుడాతనికి బోధపడినది. కాని వీరమల్లు మల్లికపై నింతటి కాఠి న్యము బూనుటకు గారణమేమి? ఆమె యాతనికుమార్తె కదా! తన తనయపై నింతటి నిరాదరణ మేమి? తనకుమార్తె యొకయైశ్వ ర్యవంతునిఁ జేయుటకు యాతనికిఁ గంటకమగుచున్నదా? ఈవిషయము లన్నియు నాతసహృదయమునఁ బ్రవేశించి యాతనిని వ్యాకులమాన సునిఁ గావించినది. ఏమిచేయుటకును యాతనికిఁ దోచలేదు. మల్లిక యెచ్చట నున్నదని యాతఁ డామెను వెదుకఁగలఁడు? తానొనర్చు ప్రయత్నము లన్నియు నతిరహస్యముగ నుంచవలయునుగదా! జనకుఁ డే మాత్రము మరింగినను యాతఁ డింటినుండి వెడలఁగొట్టఁ బడుట నిజము.

శ్యామలరావున కే మొనర్చుటకునుఁ దోచలేదు. మోహన రావు వచ్చువఱకును వేచియుండి, యాతఁడు వచ్చినపిదపఁ దగు

నుపాయ మూహించుటయా? అంతదనుక నిశ్చలానురాగబద్ధయగు మల్లిక యామొకులబాధల కోర్చుచుండవలసిన దేనా? ఆమె నట్లు దుఃఖసాగరంబునంబడవైచి యూరకుండుట న్యాయమా! న్యాయముగా కున్న నిప్పుడు చేయవలసిన దే మున్నది.

శ్యామలరా విట్లు పరిపరివిధంబుల నాలోచించి యెట్టకేల కేదియో మదిని స్థిరపఱచుకొని గృహాభిముఖు డయ్యెను.



నాలుగవ ప్రకరణము.

———:0:———

నిజముదాగునా? తొలుత నేఁగాకున్నఁ గొంతకాలమునకైనఁ బ్రపంచకంబున సత్యము వెల్లడికాక మానదు. శ్యామలరావు గారడి కన్యయగు మల్లికను ప్రేమించినట్లును, యాగారడిగుంపు పోలవరము వదలినది మొదలు శ్యామలరావు బెంగగొని కృశించి పోవుచుండుటయు నానగరవాసు లెల చెప్పుకొనుచుండిరి. నలుగురు చేరిన ప్రతిచోట శ్యామలరావుచరిత్రమే. మోహనరావు మదరాసు వెడలిన పది దినములకే శ్యామలరావుచరిత్రము నగర మంతయు వ్యాపించిపోయెను. ఒకరిద్దరు ముఖ్యస్నేహితులుగూడ శ్యామలరావు నొకటిరెండుపర్యాయము లావిషయమై మందలించిరి. కాని శ్యామలరావుమాత్రము తనరహస్యము వెల్లడి కానీయక తనకు శరీరమునం దస్వస్థతగా నున్నదనియు మోహనరావరుదెంచినంగాని తనయస్వస్థత నివారణము కాదనియు నేమేమో చెప్పి తప్పించుకొనెను. అప్పటి కామిత్రు లూరకుండిరిగాని యాతని యస్వస్థ కాతఁడు నిరూపించినది కారణము కాదని, యేదియో నిగూఢ రహస్య ముండియుండుననియు దలంపసాఁగిరి.

మరిపదిదినములు గడచుసరి కావార్త క్రమముగ విశ్వనాథరావు వీనులం బడెను. తనకుమారుఁడు గారడికన్యను ప్రేమించిన వార్త యాతనికి హృదయశల్యముగ నాటెను. ప్రాజ్ఞుఁడై, విద్యావంతుఁడైన శ్యామలరా వట్టినీచకార్యమున కొడంబడునా? విశ్వనాథరా వాపలుకుల విశ్వసింపఁ జాలకపోయెను.

రెండుదినములు గడచినవి ఆరెండుదినములు కూడ విశ్వనాథరావుగారి పరిచయులు చాలమంది వచ్చి యాతనిఁ దర్శించి, "ఏమండీ!

మీరు శ్యామలరావు నెడ నింతయుపేక్షాభావము వహించుట పాడి గాదు. మీయుదాసీనత రానురాను మీకుఁ గులకళంక మాపాదింపక మానదు. లోకులాడుకొను మాట లసత్యములని మీరనుకొను చున్నారు. ఇది యసత్యమయినచో పదుగురొక్కటే రీతిని చెప్పుకొనుట తటస్థింపదు. కావున మీరుకోరెదము శ్యామలరావును మందలించుట మంచిది. చనువుచేత చెప్ప సాహసించినందులకు మన్నింతురుగాక మరియొక సంగతి. ఎరిగినవిషయము మీకడ దాచనేల? మొన్న మోహనరావు వెళ్ళునప్పుడు మీకుమారుడుకూడ నాతనితో చాల దూరము వెళ్ళెనటగాదా! అప్పుడు మోహనరావు తనపరీక్షలు ముగిసిన వెంటనే వచ్చి యీగారడిపిల్లను శ్యామలరావు యధీన మొనర్చునట్లు వాగ్దానము గావించెనట. చూడండి. మీయమ్మాయి నానాటికి చిక్కి పోవుట లేదా? అందుల కాతనికిఁ గలమనోవ్యాధియే కారణము. వాని నొకరిద్దరీవిషయమునఁ బ్రశ్నింప నాతని కస్వస్థతగ నున్నదనియుఁ మోహనరావు వచ్చినంగాని తనకు శాంతి కలుగదనియు చెప్పఁదొడఁ గెనట. ఆప్రత్యుత్తరమే మోహనరావాతని కొసఁగినవాగ్దానమునకు సాక్ష్యమగుచుండుట లేదా? గౌరవకుటుంబ మపయశముపాలగు నేమో యని భయమగుచున్నది. చెప్పవలసినదేమో చెప్పితిమి. ఆమీద మీయిష్టము.'' అని చెప్పఁ దొడంగిరి.

పలువురొకేరీతిని నుడువుటచే విశ్వనాథరావుగారుకూడ తనకుమారునిదురుద్దేశము యథార్థమే యైయుండునని నిశ్చయించుకొనెను. ఒకపరి కుమారు నీవిషయమున మందలింపఁ దలయునని స్థిరపఱచుకొనెను. కాని తనప్రయత్నము కుమారునకుఁ గష్టము కలిగించునేమో యని యించుక సందేహింపఁ దొడఁగెను. ఎటులయినను మందలింపక తప్పదు గదా! లోకాపవాదము భరించుట కష్టము. అపయశ మార్జించుటకంటె నిజసూను నెడఁబాయుటయిన సమంజసమేయని భావింపసాగెను.

విశ్వనాథరావు మెల్లగ కుమారునిగదిలో ప్రవేశించెను. శ్యామలరావు రైనాల్డ్సుచే రచియింపబడిన యింగ్లీషునవల నొకదానిని చదువుచుండెను. ఆగది చాల సుందరమైనది. అం దొకమూలను గోడ కానుకొని యుండిన బీరువాయును రెండుపడకకుర్చీలును నొకపట్టెమంచము మాత్రమే గలవు.

విశ్వనాథరావుగారు శ్యామలరావు గదియందు ప్రవేశించినంతనే శ్యామలరావు కుర్చీ నుండి లేచెను. ఎంత పనియున్నను పినతండ్రి తన్ను వర్తమాన మంపుటయేగాని యెన్నడును తనకొరకు నాగారమునకు వచ్చి యెరుంగడు. నా కేదియో ప్రబలకారణ ముండి యుండవలయు నని యాతం డాలోచింపం దొడంగెను. ఒకవేళ తాను నళినిని ప్రేమించి నట్లు తనజనకుండు వినియుండెనా? తనయొక్క కార్యకలాపమునుగూర్చి తండ్రి తన్ను నిందించునేమో యని యాతండు భీతిల్లసాగెను. కొంతవడికి చెదరిన మది కుదుటపఱచుకొని యాతండు కూడ నొకకుర్చీపై కూరుచుండెను. తిరువాత వా రిరువురు నిట్లు సంభాషింప దొడంగిరి.

విశ్వ—నాయనా! రెండువత్సరములక్రిందటనే నీకు వివాహ మొనర్పవలయునని సంకల్పించితిని. కాని యప్పుడు నీవిద్యపూర్తి కావలయునని నీవు కోరుటచే యూరకుంటిని. ఇప్పటికి నీవిద్య పూర్తియైనది. నేనుకూడ వృద్ధుండ నగుచుంటిని. ఈశ్రావణమాసములో వివాహ మొనర్పవలయునని సంకల్పించుకొంటిని. నీయభిప్రాయ మేమి?

శ్యామ—నాయనగారూ! మీమాట కెదురాడి నందులకు మన్నింతురుగాక నా కిప్పటిలో పెండ్లి వలదు.

విశ్వ—ఎందుచేత?

శ్యామ—నా కిష్టము లేదు.

విశ్వ—మేము నిర్ణయించిన సంబంధ మిష్టము లేదా? లేక వివాహమే యిష్టము లేదా?

శ్యామ— రెండును నా కంగీకారములు గావు.

శ్యామలరావు తండ్రియెదుట వివాహము వలదని చెప్పుటచేత విశ్వనాథరావు తనకుమారుని విషయమున వినిన యపోహ యథార్థమని తలంచెను. ఇంచుక తీవ్రముగా "ఓసీ! మల్లికను పెండ్లాడుదువా? నేను కర్ణాకర్ణిగ వినియుండియుఁ గూడ నింతదనుక నిన్నావిషయమున నేమియు మందలింపలేదు. మనయూరనున్న పెద్దపెద్ద లందరునుఁ గూడ నీప్రవర్తననుఁ గూర్చి యెన్నియో విధముల చెప్పుచుండిరి. వారి నిందాగర్భితవచనములు నేనువిని సహింపలేను. "బ్రహ్మచారియు, బెండకాయయు ముదిరినఁ బనికిరావని పెద్ద లనుట కల్లగాదు. నీకింతకాలము వరకు పెండ్లి చేయకుండుట చేతనే నేను నిందింపఁబడుచుంటిని. దానికి దోడు నీవుగూడ యిట్టినీచకార్యమున కొడిఁగట్టినచో లోకు లాడు మాటలతో నేను కుమిలిపోవలసినదే. కుమిలిపోవుటయే గాదు మరణమే శరణ్యము. చెప్పుము. నాయభిలాష దీర్చి నీ మేనమామకుమార్తె సత్యవతినిఁ బెండ్లాడుము. పిల్లవయస్థురా లగునని వారు తొందర నొందుచున్నారు. బాగుగ నాలోచించుకొనుము. హీనకులస్థురాలగు మల్లికను పెండ్లాడుట నీతివిరుద్ధము." అని యొకయుపన్యాసము ప్రారంభించెను.

విశ్వనాథరావు గారి నోటివెంట వెడలుచున్న యొక్కొక్క యక్షర మొక్కొక్క శూలము వలె నాతని హృదయమున నాటిపోయెను. అతఁడు నిశ్చేష్టితుఁడై మ్రాన్పడి నిలిచిపోయెను. తాను జనకుని యాగ్రహమునకు పాత్రుఁడయ్యెనని తెలిసికొనెను. ప్రేమకొరకు తండ్రియాజ్ఞను నిరసించుటయా? లేకపిత్రాజ్ఞాపాలనముకొఱకు తనమీఁదనే పంచప్రాణముల నుంచుకొనిన మల్లికను విడనాడి యామెజీవితమును దుఃఖభాజన మొనర్చుటయా? శ్యామలరావు యాలోచనాశూన్యుఁ డయ్యెను. అతనిసూక్ష్మబుద్ధి మొద్దు వారిపోయెను. కర్తవ్య

నిర్ధారణము గావింపలేక యాతఁడట్లే నిలువఁబడి పోయెను. జనకున కప్పు డేమి ప్రత్యుత్తర మొసంగవలయునో తోచలేదు.

నిశ్చలుఁడై తనయెదుట నిలువంబడిన శ్యామలరావును గాంచి విశ్వనాథరావు ద్విగుణీకృతతీవ్రతతో "ఏమిరా? నాపలుకులు నీకు వినబడలేదా? వినఁబడియుఁగూడ నీముసలివానికి ప్రత్యుత్తర మొసంగుటేల యని నిరసనభావమును బూనితివా? పాడుమోహనుఁడు నీ కెట్టి దురుద్దేశమును బోధించెను? వాఁడు నీకు మల్లిక నిచ్చి పెండ్లి చేయును. నీ వాదొమ్మరిపిల్లను పెండ్లాడుదువు. పరువు ప్రతిష్ఠ, కులము, గౌరవము, మర్యాద యన్నియు నీటఁ బడిపోవలసిన దేనా? వర్ణభ్రష్టుఁడవై నీచస్త్రీ సాంగత్యమే స్వర్గసౌఖ్యముగ నెంచుచు, నలువురిచేతను ఛీ ఛీ యనిపించుకొనుచు బ్రతుకు బ్రతుకుకూడ యొక బ్రతుకనియే యెంచితివా? ఇంతవరకు మనవంశమున నెవ్వరును వ్రేలు పెట్టి చూపించుకొని యుండలేదు. పోనిమ్ము. నా కేల నీగోల? నీ విపుడు సత్యవతిని పెండ్లియాడుటకైన నంగీకరింపవలయును. లేదా నాగృహము వదలి యైనఁ బోవలయును. మోహనరావు నింక నాగుమ్మముసఁ గాలిడనీయను. నాద్రవ్యము వాని కెంతవఱకుఁ బ్రాప్తమో యంతవఱకుఁ బెంచితిని. విద్యాబుద్ధులఁ గఱపితిని. ఇఁక వానికిని నాకును ఋణానుబంధము దీరిపోయినది." అనెను.

అంతవఱకును శాంతత వహించియున్న శ్యామలరావున కించుక యలుక జనించెను తా నొనరించిన పనికి యకారణముగ మోహనరావు శిక్షింపఁబడుట యాతనికి బాధాకరముగ నుండెను. వచ్చిన యపకీర్తి రానే వచ్చినది. మల్లికను జేబట్టక తప్పదని నిశ్చయించుకొనెను. గంభీరభావముతో, "తండ్రీ! నావివాహవిషయమై నే నిప్పు డేమియు నిర్ధారణ గావింపలేను నాయిష్టము వచ్చినప్పుడు నాయిష్టము వచ్చిన కన్యను పెండ్లాడెదను. నావిషయమై మీ రేమియు మనోవ్యాకులత


వహింపవలదు. నలువురిలో నగుబాట్ల ననుభవింపవలదు. మోహాను నకు వలెనే నాకను మీకనుం గలఋణము కూడ............"

శ్యామలరావుకనులు నీరు గ్రిమ్మెను. అతఁడు తనభుజముపై నున్న రుమాలుతో కన్నీరు దుడుచుకొనెను. 'ఛీ! ఏటికి నాకీ వ్యామోహము. ఎక్కడితండ్రి! ఎక్కడితల్లి! వీ రింద రాపత్కాలమున నష్టపడుదురా? మిత్రునికొఱకు మిత్రుఁడు ప్రాణత్యాగ మొనర్చినట్లు చాలగ్రంథముల యందు వినియుంటిని గాని—కుమారునికొఱకు తలిదండ్రులు త్యాగ మొనర్చిన ట్లెందును వినియుండలేదు. మల్లికను పెండ్లాడ గల్గినను సరే. పెండ్లాడలేక పోయినను సరే. అనిత్యమయిన శారీరసౌఖ్యము నపేక్షింపను. కాని—పవిత్రహృదయుఁడు, పరోపకారపరాయణుఁడు నగు మోహనరావుపైఁ బ్రయోగించిన దారుణాస్త్రములు నను బాధించు చున్నవి. వానిహృదయశాంతికొఱకు-వాని భావిజీవితసౌఖ్యముకొఱకు-నే నిప్పుడు గృహత్యాగ మొనర్పకతప్పదు. గృహత్యాగమే కాదు. అవసరమయిన యెడల ప్రాణత్యాగము కూడ నొనర్చుటకు వెనుదీయను.' అని యాత్మగతంబున స్థిరపఱచుకొని "తండ్రి! మీకును నాకునుకూడ ఋణము తీరిపోయినది. నేను భవద్గృహమును వీడుటకు నిశ్చయించు కొని యుంటిని. కాని—ఒక్కకోరిక— నా యీతుదికోరిక మాత్రమే మీ రీడేర్చి నాకు హృదయశాంతి నొసంగుడు. ఈజీవితమున శ్యామల రావు మి మ్మర్థించున దొక్కటియే. ఒనర్చెదనని వాగ్దాన మొసంగినచో నెరింగించెదను. లేకున్న నాకోరికను నాహృదయముననే పదిల పరచుకొనెదను.............పోనిండు. వాగ్దాన మేల? నేటిరాత్రి యేడుగంటలవఱకు నే నిలువీడి పోయితినని మీ రెవరితోడను దెలుప కుందురని నాప్రార్థన. నా కడపటి ప్రార్థన. పైవారితోడనే గాదు, ఏడు గంటలలోపులో నాజనని—నాయభివృద్ధికి మూలకారణము సదా నాక్షేమమునకై పరితపించుచుండు తల్లికిఁ గూడ నాయీప్రయాణ

వృత్తాంత మెరింగింప రాదని నాప్రార్థన. నేను నిజముగ మీ తనయుడ నైనచో, మీహృదయమున లేశమాత్రమయిన పుత్రప్రేమ యున్నచో నాయీతుదికోరిక చెల్లింతురుగాక" యని పలుకుచు శ్యామలరా వా గదివీడి సావడిలోఁ బ్రవేశించెను. అచట ద్వారముకడనున్న సేవకుఁడు శ్యామలరావు గంభీరవదనము గాంచి నివ్వెరఁబోయెను. అంతవఱ కెన్న డును శ్యామలరా వట్టిగంభీరత గాంచుట యాసేవకుఁడే గాదు— ఎవ్వరును గాంచి యుండలే దనియే చెప్పవచ్చును. శ్యామలరావు సావ డిమధ్య నిలచి యొకపరి నలుమూలల దిలకించెను. అతనిదృష్టి కాసేవ కుఁడు దక్క యెవ్వరును గాన్పింపలేదు. తనహృదయగతంబుననే మాతృదేవతకు నమస్కరించి, తనయభివృద్ధికొఱకు కాచెను దీవింపు మని ప్రార్థించి యాగృహమును వీడెను. భవనము ప్రక్కనే గల యశ్వశాలలోని కరిగి తనయశ్వము నధిరోహించి ప్రాగ్దిశాభిముఖుఁడై యదృశ్యుఁ డయ్యెను.

శ్యామలరావు గంభీరోపన్యాసము నాలించుచున్న విశ్వనాథరా వట్లే కొయ్యబారి పోయి కుర్చీపై మూలుచు కూరుచుండెను. శ్యామలరావు వెడలిపోయిన పిదప గూడ శ్యామల రావు పలికిన గంభీరవాక్యము లాతనికర్ణరంధ్రంబులఁ బ్రతిధ్వనించుచుం డెను. శ్యామలరా విఁకను తనయెదుటనే నిలచి తనతో నంభాషించు చున్నట్లుగనే యావృద్ధుఁడు భావించుచుండెను. శ్యామలరావు గంభీర వదనుఁడై ఘోటకముపై నదృశ్యుఁ డగుట కనులారఁ గాంచిన భటుఁ డు తడబడు నడుగులతో గదిని సమీపించి యాతనిఁ బిలచువఱకు విశ్వనాథరావుగా రాశ్చర్యసాగరమునుండి వెలువడలేదు. తనకుమా రుఁడు గుఱ్ఱముపై వెడలిపోయినవార్త నాభటునివలన విని మండిపడుచు "పోనిమ్ము. వాఁ డెట్లు చచ్చినను నేను విచారింపను. నే నిప్పుఁడే నాయన్నకుమారునిఁ బెంచుకొనియెద. నాకు శ్యామలరావు కుమారుఁ

జేకాడు" అని పలుకుచు కుర్చీనుండి లేచెను. ఆతనియెదుట నున్నగోడకు చిఱునగవు తాండవించుచున్న శ్యామలరావు చిత్రపటము వ్రేలాడుచుండెను. విశ్వనాథరావాపటము గాంచి, "దుర్మార్గుడా! నాకోపము నీకు మందహాసము కావించుచున్నదా?" యని పలుకుచు నాపటమును గట్టిగ సావడిలోనికి విసరివైచెను. ఆపటము సహస్రభిన్నములై పోయెను. విశ్వనాథరావాశయనాగారము వదలి తనగదిలోనికిపోయెను. ఆలోచనాశూన్యమై కలత నొందుచున్న హృదయముతో నాతఁడు తల్పంబున మేను వ్రాల్చెను. ఆతని హృదయవేదన మించుక శాంతింప జేయుటకో యనునట్లు నిద్రాదేవత యాతని నావహించి నిద్రాముద్రితుని గావించినది.



అయిదవప్రకరణము.

———:0:———

శ్యామలరావు వెడలిపోయినపిదప విశ్వనాథరావు నిద్రించినట్లు వెనుకటి ప్రకరణమునఁ జెప్పియుంటిమిగదా! మూడుగంట లగుసరికి యాతఁడు నిద్రనుండి మేల్కాంచెను. అప్పటి కాతనిహృదయమునకు స్వస్థత చేకూరెను. శ్యామలరావునకును తనకును జరిగినసంభాషణా విధానము నొక్కొక్కటే స్ఫురణకుఁ దెచ్చుకొనుచుండెను. నిజసూనుని వియోగమునవలనఁ జనించిన క్లేశముకంటె, యపకీర్తిభారము తొలఁగి నందులకు గలిగినయానంద మాతని కెక్కుడై దోచెను. మోహన రావునుగూడ నిఁక తనగృహమునకు రానీయవలదని నిశ్చయించుకొని యాతని కుత్తరము వ్రాయ ప్రారంభించెను. నిజసూనుని యింటినుండి తొలఁగింప సాహసించిన విశ్వనాథరావు పెంచినమోహనరావును రా వలదని వ్రాయుట యాతనికి దుస్సాధ్యమగునా? ఆతఁ డుత్తరమును పూర్తిగావించి కవరులో నుంచి పైనమోహనరావు చిరునామా వ్రాసెను. భటునిచే నాయుత్తరమును పోష్టులో పారవేయుమని చెప్పి పంపి తాను లోనికిం బోయెను.

సుశీల కాఫీ కాచి నాథుని, కుమారుని పిలువవలయునని యను కొనుచుండెను. ఇంతలో విశ్వనాథరావు వంటయింటిలోనికి వచ్చెను. ఆతనిఁ గాంచి యామె "అబ్బాయి యేడీ? కాఫీ తయారయినది. పిలువ వలె ననుకొనుచున్నాను." అనెను.

"లేదు. ఎచ్చటకో వెళ్ళెను."

"కాఫీ చల్లారిపోవు నేమో. పొయ్యిమీద పెట్టనా!"

"అక్కరలేదు. వాఁడింటికి రాడు."

పాప మమాయకురాలగు సుశీల యాతనియుద్దేశమును తెలిసికొన లేకపోయెను. శ్యామలరావు సాయంకాలమువఱకు యింటికి రాడని యామె యనుకొనెనేగాని యిక నెన్నడును యాతఁడు వారియింట నడుగిడడని యామె భావింపలేదు. భర్త కొకగ్లాసులో కాఫీ పోసి యొసంగెను. విశ్వనాథరావా కాఫీ త్రాగి యామెతో మరేమియు మాటలాడక సావడిలోనికి వెడలిపోయెను.

ఆరాత్రికి కూడ శ్యామలరావింటికి రాకపోవుటచే సుశీల మరల శ్యామలరావేడని నాథుని బ్రశ్నించెను. మధ్యాహ్నము తా నడిగిన మాటయందలి యర్థ మామె గ్రహించి యుండలేదని తలంచి "సుశీలా! శ్యామలరావును మరచిపొమ్ము. వానినింక మనయింట గాలిడ వలదని యాజ్ఞాపించితిని" అనెను. ఆమెకు తలపై పిడుగు పడిన చందంబున నామెయా పలుకు లాలించి కూలబడిపోయెను. కుమారుఁ డెంతదుర్మార్గుఁడైనను కన్నతల్లి యాతని నింటనుండి వెళ్ళగొట్టుట కంగీకరింపదుగదా! అట్టివో వినయవిధేయతలు గలిగి, యనిశం బెల్లరకును తలలో నాలుకవలె మెలంగుచున్న శ్యామలరావింటనుండి వెడలఁ గొట్టఁబడెనని విని యేతల్లి సహింపఁగలదు? సుశీల మూర్ఛాక్రాంతయై పడిపోయెను. ఆమెపాటు చూచికూడ విశ్వనాథరావొకింతయైన గనికర మూనలేదు. ఆమెను రెండుచేతుల నెత్తి సావడిలోని యొకమంచముపై బరుండఁజేసి యొకదాసిని పిలచి యామె కుపచారములు చేయుచుండు మని నియమించెను. తాను తిరిగి వంటయింటిలోనికిఁ బోయి స్వయముగ వడ్డించుకొని భుజించెను. ఆహా! విశ్వనాథరావు పాషాణహృదయము! శ్యామలరావు పోకడకు విచారింపకున్న మానె, యనురాగవతి, సదా తనకష్టసుఖంబుల భాగస్థురాలై వినయసంపన్నయైన సుశీల దుఃఖముకూడ యాతని నిసుమంతయు చలింపఁజేయలేదు.

విశ్వనాథరావు భోజనము ముగించి సావడిలోనికి వచ్చెను. అప్పటి కింకను సుశీల తెలివిఁ గాంచలేదు. ఒక్కపరి యామెనుఁ బరి కించి విశ్వనాథరావు తనశయనాగారమునఁ బ్రవేశించి సుఖనిద్రఁ గాంచెను.

రాత్రి పదిగంటలు దాటినపిదప సుశీల తెలివిగాంచెను. ప్రక్క నొక్క పరిచారికమాత్రమే యుండెను. గోడకు వ్రేలాడుచున్న గడి యారమును చూచి యామె పదిగంటలు దాటినదని తెలిసికొనెను. ఆమె గర్భకోశమునుండి దుఃఖము పొంగిపొంగి వచ్చుచుండెను. 'దాసీ! పంతులుగా రెక్కడ?' యని యామె దుఃఖపూరితసయనయై ప్రశ్నించెను.

"అమ్మా! నిద్రించుచున్నారు. మీరు భోజన మొనర్చెదరా?"

"భోజనమా! ఈజన్మమున నిక నాకు భోజన మవసరము లేదు. నవమాసములు మోసి కని పెంచిన కుమారుని — చిన్ననాటను నుండి కంటికి రెప్పవలె కాపాడుచు విద్యాబుద్ధులం గరపిన సుతుని — వినయవిధేయతాదిసకలసద్గుణనిలయుండగు నందనుని విడనాడిన క్షణముననే నేను నిద్రాహారములకు దూరమై పోతిని. కుమారుఁడు ప్రాజ్ఞుఁడై యచిరకాలములో వివాహితుఁడగు ననియు, కొడుకును కోడలును యన్యోన్యానురాగ బద్ధులై సౌఖ్యపరంపరల నోలలాడుచుండ నేత్రా నందకరముగఁ జూచి యానందింపవచ్చుననియు తలంచి యువ్విళ్ళూరు చుంటిని గాని, యింతలో నిట్టివ్యాఘాతము తటస్థించి నాకంటికి దూర మై పోవునని కలనైన దలపోయ లేకగదా! ఏకపుత్రవియోగక్లేశము భరించుటకన్న మరణించుట మేలు. దాసీ! నేనింక జీవింపను. అయ్యో! నాకుమారుఁడు, నాముద్దుబిడ్డఁడు కట్టుబట్టలతో నింటనుండి తరుమఁ బడి యేచెట్టుక్రింద బిక్కుగ వాపోవుచున్నాఁడో గదా! అయ్యో! దాసీ! నాతనయుఁడు వెడలిపోవు నప్పు డొక్కరైన నాతో చెప్పరైతిరిగదా! మీపంతులుగారు చెప్పవలదని యాజ్ఞాపించితిరా? లేక చెప్పనేల యని

మీరే యూరకొంటిరా? అవును, దయానిలయుండని బిరుదు వహించిన యాభగవంతునికే నేను పగదాననైనప్పుడు మీకు మాత్రము కాకుండునా? దైవమా! నే నెవ్వరి మూచుకొని జీవింపగలను?" అని పరి పరివిధముల వాపోవుచున్న సుశీల నాదాసి కొంతవడి కోదార్చి ఆమెను భుజింపఁ జేసెను. నిజముగ నామె విస్తరియందు కూరుచుండి లేచి పోయెను. పాప మామె కన్న మెట్లు హితవుగ దోచును? లేక లేక జన్మించిన కుమారుఁడు — స్ఫురద్రూపి — సద్గుణనిలయుఁడు — నేడో రేపో యున్నతోద్యోగములోనికి వచ్చి సకలమానవుల గౌరవములకును పాత్రుఁడు కాఁదగినవాఁడు — అట్టి శ్యామలరావు, తండ్రిచే పరాభవింపఁబడి యొంటరిగ యిలువిడిచిపోవుట కన్నులార గాంచియు, నేమియు జేయజాలని సుశీల యిప్పట్టున కడుపార భుజింపఁగలదా? కన్నార నిదురింపఁ గలదా? ఆరాత్రియంతయు నామె యట్లే వేగించెను.

తెల్లవారినపిదప కూడ నామె యింటిపనులం దావంతయు కలుగఁ జేసికొనలేదు. తనశయనాగారముననే శయ్యపై బరుండి కుమారుని కొఱకు విలపించుచుండెను. ఆనాఁడు విశ్వనాథరావునకు కాఫీ లేకపోవుటచే నాతఁ డెనిమిదిగంటలవఱకు వేచియుండి సుశీలగది కడ కరిగి "కాఫీ కాచ లేదా?" యనెను.

"లేదు. మీరిక సుశీల నాసించుకొనవలదు. మంచముమీద నుండి లేచుటకైన నాకు శక్తి చాలదు. నాకుమారునితో పాటు నా యావచ్ఛక్తియు నంతరించిపోయినది. నిద్రాహారపానీయములపై భ్రాంతి నశించెను. జీవములపై గూడ విరక్తి జనించెను. కాని, యాత్మహత్య పాపదాయకమగుటచే నందులకు సాహసింప లేకున్నాను. క్షమింపుఁడు. సుశీల గతించినదనియే భావింపుఁడు." అనెను.

విశ్వనాథరావు వికలహృదయుఁ డయ్యెను. తానొనరించిన సాహసకృత్యము సుశీలను కంటకమై బాధించుచుండెనని యాతఁ డా

లోచించెను ఆమె దుఃఖము గాంచుకొలఁది యాతనిహృదయ మించుక మెత్తబడసాఁగెను.

“సుశీలా! శ్యామలరావు నింటనుండి వెడలఁగొట్టుట నీకుఁ గష్టముగా దోచెనా? వా డొకదొమ్మరిపిల్లను పెండ్లాడుట నీ కింపుగ నుండెనా? మన కంగీకారమయినను లోకులకైన వెరువవలదా? పవిత్రమైన వంశమును గంగపాలు గావించుకొను మందువా? ఇంతవఱ కెవ్వరి చేతనుఁగూడ వేలు పెట్టి చూపించుకొనని మనసద్వంశము నేటి కీ దుర్మార్గుని మూలమున నపజయముల పాలగుచుండుట చూచి యెట్లు సహింపఁగలను? కొలదిదినము లింటనుండి వెడలఁ గొట్టినచో బుద్ధి తెచ్చుకొని యాతఁడే తిరిగివచ్చునని యెంచి యట్లు గావించితిని. ఒకవారము దినము లూరకుండుము. అప్పటికిని వాఁడు తిరిగి రాకున్న వెదకింతము.” అని యప్పటి కామెను శాంతపఱచెను.



ఆటవ ప్రకరణము.

———:o:———

"అక్కటా! స్త్రీజన్మ మెంత చెడ్డది! ఇన్నిదినంబుల నుండియు నే నెంతయంధకారమునఁ బడిపోయియుంటిని! వీరమల్లు నానిజజనకుఁ డనియే తలంచియుంటిని — ఈతఁడు నన్నెత్తుకొని వచ్చి పెంచుచుండె నని యెఱుంగనైతిని. ఆపెంచుటలో నయిన పుత్రికాప్రేమతో నున్నాఁ డనుకొంటిని. కాని, యిట్లు మోహాంధుఁడై నాకు దుస్సహావేదన గల్పించునని యెఱుంగనైతిని. హా! తలిదండ్రులారా! మీ రింత నిర్దాక్షిణ్యహృదయులై తి రేమి? పుత్రిక నెత్తుకొని పోయినఁ దుల కించుకంతయైన మది వగంబు గాలేదా! కటకటా! దైవమా! నే నెంత పాపాత్మురాలను! ఏమహారణ్యముననైన సప్రమానుగ పుట్టింపక యిట్లు స్త్రీజన్మ మేల గల్గించితివి? గల్గించినచో కురూపిణిగఁ జేయక యిట్టి యసమాన సౌందర్య మేల పొనగించితివి? నా కిప్పుఁ డేమిదారి? ఈదుర్మార్గుని బారి నుండి యెట్లు తప్పించుకొందును? ఆత్మహత్య గావించుకొందునా? మనస్సొప్ప కున్నది. నవమోహనాకారుఁడును, యనురాగసముద్రుఁడును నగు శ్యామలరావు ప్రణయస్వరూపము నన్నాత్మహత్యకుఁ బాల్పడ నీయ కున్నది. అయ్యో! నా యీ నివాసము శ్యామలరావున కెట్లు తెలియును! ఆ దయామయుఁ డెట్లు నన్నుం గనుంగొని రక్షించును?" అని పరిపరివిధంబుల దుఃఖించుచు మల్లిక, ద్వారపూడి సమీపమున వీరమల్లుచే నేర్పరుపఁబడిన డేరాలో కూర్చుండి యుండెను. ఆమె మోము సంపూర్ణపూర్ణిమాచంద్రబింబమును ధిక్కరించున దయ్యును, నేడు విచారాక్రాంత మయియుండుటచేత రాహుగ్రస్తమైన శశిబింబమువలె గళావిహీనమై యుండెను. కేశము లపరిష్కృతములై

యుండెను. జీర్ణవసనధారి యయ్యును, యామెసహజలావణ్యము సర్వ జనహృదయాకర్షణీయమై యొప్పుచుండెను. ఔరా! అట్టిశిరీషకుసుమ సుకుమారి కెట్టిదుస్సహవేదనము గల్పించెను.

విధాత తనమునెట్టియున్నట్టులనే గల్పించి మానవుల శోధించు చుండెనుగదా! పాపము! మల్లిక యిట్టికష్టము లనుభవించుటకంటె వీరమల్లును పెండ్లాడి సుఖింపరాదా! వీరమల్లు సాహసికాడుకదా!? సౌందర్యమున శ్యామలరావువంటివాఁడు గాకపోయినను సుందరుఁడేగదా! ధనము విషయమునను నాతఁడుకూడ సమానపాటివాఁడే. ఇతరుల యెడ నున్నట్లు మల్లికయును వీరమల్లునందు ప్రాణములనిడి నటించుచుగా భావించుచుండెను. మల్లికను యామెయెప్పుడు కంగీకరించిన నాతనిసర్వస్వమును మల్లికయందే యామెతో నంత సంతోషము లేదు. వసుధ యమునందైనను మల్లికకోసము దాటుటకు వీరమల్లు సాహసిం చలేడా. నిరంతరవిశ్వాసయుక్తుఁడై తనయనుగులతో మడుగు లొత్తుచు సంచ రించు వీరమల్లును నిరసించుట మల్లిక యవివేక మందుమా? లేక యాతనిని ద్వేషించుటలో మల్లిక కేదయినను బలవత్కారణ ముండి యుండునా? ఒకవేళ నాతఁడు దుర్మార్గుఁడని యామె వెనుదీయు చున్నదా? ఏమో యెవరు చెప్పఁగలరు! మల్లిక వీరమల్లును పెండ్లాడ నంగీకరింపకపోవుటకును, శ్యామలరావుకొరకు బ్రాణత్యాగమైన నాచ రించుటకు సిద్ధపడుటకును గలకారణ మామెకే తెలియవలయును గాని మనకెట్లు తెలియును? సరే వినుము. మల్లిక ద్వారమువైపు తదేక దృష్టితో చూచుచున్నది. ఆమె మనఃకల్లోలము హెచ్చుచుండెను. ఎందు చేత? అద్వారముకడ నెవ్వరున్నారు?

వీరమల్లు నింకొకఁడు నిరువురును సంభాషించుచున్నారు. వారి సంభాషణాంశము చాలదూరమున నుండుటచేతను, వారతిరహస్యముగ మాటలాడుచుండుటచేతను మల్లిక చెవులఁబడుట లేదు. ఆమె వారి

సంభాషణ వినవలయునని యుత్సహించుచున్నను, యాస్థలము వదలి వారిని సమీపించుటకు సాహసింప లేకపోయెను. అందులకుఁ గారణ మామెకు వీరమల్లుయెడఁగల భయమేగాని వేరొండు గాదు. వీరమల్లు దుర్మార్గుఁడనియు, సమయము వచ్చిన కూనీ యొనర్చుటకు గూడ వెనుదీయఁడనియు మల్లిక పూర్తిగ యెఱుఁగును. అందుచేతనే యామె వీరమల్లుకంట బడుటకుగాని, యాతని కెదురాడి సంభాషించుటకుగాని, జంకుచుండెడది. కాని పత్రికా విషయమున నామె కాతనికడఁ గలభయ మంతయు నశించెను. అతనిపై శితికరవాలధారల కాహుతి యగుట కయిన నామె సమ్మతించెను గాని యాతనిఁ జేఁబట్ట నంగీకరింప లేదు.

పాఠకులారా! ద్వారము వైపు చూడుడు. వారిసంభాషణము ముగిసినది. వీరమల్లు వెంకోజీ నావలకుఁ బంపివైచి మల్లికను సమీపించెను.

"మల్లికా! బింబాధరముల యందలి ప్రేమామృతధారలఁ గ్రోలు భాగ్యము నా కెప్పుడు ప్రసాదింతువు?"

"తండ్రీ! ఏల యీకర్ణకఠోరవాక్కులు. నేను జ్ఞానవంతురాల నయినప్పటినుండియు నిన్ను పితృభావమున దిలకించుచున్నదానను. ఇప్పు డాభావమును మార్చుకొనుట భావ్యమా? అది ధర్మ మగునా? ఒకవేళ ధర్మమే యయినను నయ్యది సాధ్యమగునా? ప్రేమకుఁ బుట్టు బుద్ధి పుట్టదు పుల్లలతోఁగాని నశింపదుగదా! నీయెడ చాలకాలము క్రిందట నా కుదయించిన పితృభావ మాజన్మాంతమును మారుట సంభవింపదని యెఱింగియుండియు నన్నిట్టు వ్యాకుల మందఁజేయుట తగునా?"

"మల్లికా! నీవు చెప్పినది నిజమే. నీపసిదనంబున నే నీలావణ్యము చూచి భ్రమించి యౌవనాంకురసమయమున నీవు జగదేకసుందరి వగుదు వనియు, నప్పుడు నీయాలింగనచుంబనాదిసురతక్రీడల

దేలియాడుచు స్వర్గసౌఖ్యమనుభవింపవచ్చుననియు, పుట్టినానాఁటనో, నిన్నన్నివిధంబులఁ బెంచి, పెద్దదానిం గావించిన నన్ను నిరాకరించి దుఃఖింపఁ జేయుట నీకుమాత్రము న్యాయమని తోచుచున్నదా? నీవు నన్ను తృణీకరించుటచే సంభవించునో నాకే మూఢంబగములు, యీ దానదాసీజనంబులు యూరేంగానములు నేల? ఎక్కడఁ గనులు మూసికొని కూరుచున్నను, యెక్కడనో నాపేరనున్న ద్రవ్యమునుపై వచ్చునష్టముతో నాజీవనోపాధి నిర్విచారముగ జరుగునుగదా! మదరాసు పార్కుకడ నున్న నాదివ్యభవనమున హంసతూలికాతల్పముపై సుఖంబుగ నమగుకొందఁ బెట్టు నగిత్యము నేటండ నుండఁగలను. నిన్నెత్తుకొని వచ్చుటచేతను. నీతండ్రి ప్రభుత్వమువారి నిషేధమున నన్ను బట్టించి నిన్ను వారల వశముఁజేసినిపోయిన నాజీవితమును దుఃఖభాజనమొనరించు నేమో యనుభయంబున నిల్లు పరిచ్ఛన్నవేషముతో యూరూరు తిరుగవలసినవాఁడనైతిని ఈకష్టమును నీవు నన్నుఁ బెండ్లాడి యీ జన్మంబున నాతో నిష్టోపభోగంబు లనుభవించినచో నేను మదరాసు పోయి, మనదివ్యభవనమునఁ బ్రవేశించి సుఖింపవచ్చును. మన మిరువురమును మనోవాక్కాయకర్మంబుల నొకరి నొకరు ప్రేమించిన పిదప నీ తండ్రియుఁగాని, ప్రభుత్వమువారుగాని మనల నేమియుఁ జేయఁ జాలరు. మనకే ప్రచ్ఛన్నవేష మవసరము లేదు. పైగా, నాలాంటి ధీర స్వాంతుఁడు, యమితధనాఢ్యుఁడును నీకుమాత్రము భర్తగ లభించి నందులకు నీతండ్రి యమితానందము నొందును. నామాట పాలించి నీహృదయక్షేత్రమున నాప్రేమబీజమునకు తావొసంగు ..."

వీరమల్లు నుడివి సత్యాతఁ డమితధనాఢ్యుఁడైనఁ గావచ్చును. మదరాసులో నాతని కొకదివ్యభవనముండినఁ నుండను నగవచ్చును. గాని యస్థిరమైన భాగ్యభోగములకాశించి, పవిత్రమైన ప్రణయప్రవాహము నరికట్ట మల్లిక యనుమతించునా? కల్ల. ఆమెకు శ్యామలరావుపై గల

నిశ్చలానురాగము—ప్రణయము—పవిత్రమైన ప్రేమ—సూర్య చంద్రులు గతులు తప్పినను, కులపర్వతంబులు కూలిపోయినను, భూమ్యాకాశము లేకయుండినను, జలనిధు లింకిపోయినను — యానిర్మల ప్రేమజ్యోతి యస్తమింపదు. ఆజ్యోతియే యంతరించుట సంభవించినచో మల్లిక నామమాత్రావశేషయే యగుట నిశ్చయము. అందుల కెంతమాత్రమును సందేహము లేదు. ఆహా! పవిత్రప్రేమపాశబద్ధులగు వారికి ప్రపంచమే తృణప్రాయ మగును గదా!

మల్లికకు గాఢ యిప్పుడు పట్టిస్థితిలోనికే వచ్చెను. వీరమల్లు దీనాలాపము లేమియు నామెచెవిసోకి లేదు. ఆమె నిశ్చితాభిప్రాయము వలలింప లేదు. మఱగింపఁ జాలదు.

మల్లిక మూకీభావము గాంచి వీరమల్లు మరల నిట్టుల పలుక మొదలిడెను.

"మల్లికా! పలుక వేమి? నాపలుకులు నీకు వినఁబడుటలేదా? వినఁబడుచుండియు నిర్లక్ష్యభావము వహించితివా? చెప్పుము. నీ నిశ్చితాభిప్రాయ మెఱింగింపుము. నీమనోగతనిర్ధారణ మెఱింగినపిదప నేను కర్తవ్య మాలోచించెదను.

ఆసమయమున నాతని ముఖమున నించుకగంభీరభావ ముదయించెను. ఆంగికభావ మితరులకు భయోత్పాత మగునేమో కాని మల్లికమాత్ర మిసుమంతయు జంకలేదు. ఆమె నిశ్చలదృష్టులతో వీరమల్లును తిలకించుచుండెను. అప్రయత్నముగ నామె నోటనుండి, "నీ యభిలాష నెరవేరదు" అను మాటలు వెలువడెను. ఆమాటలు విని నంతనే యాతఁడు దండతాడిత భుజంగమువలె మండిపడుచు 'మల్లికా! ముందువెనుక లాలోచించుకొనక నీయిచ్చ వచ్చినట్లెల్ల వదరుచున్నావు. కానిమ్ము. నీ కప్పుడెవ్వ రడ్డము వచ్చెదరో చూచెద' ననిపలుకుచు యా దుర్మార్గుఁడు తనచేతనున్న పెద్దకొరడాతో నామెనుఁ గొట్ట

నారంభించెను. ఒకటిరెండుదెబ్బ లామె యెట్లో భరింపఁగలిగెను. వీరమల్లు నిర్దాక్షిణ్యముతో నామె నదేపనిగఁ గొట్టఁదొడంగెను. ఆమె యాదెబ్బల కోర్వఁజాలక తన రెండుచేతులను జోడించి యాతనికి నమస్కరించుచు ప్రార్థింపసాగెను. కాని యామెప్రార్థనము లాహృదయమును కరగింపఁ జాల వయ్యెను. మోహావేశపరవశుఁడగు నాతఁ డొడలు తెలియక యట్లే కొట్టుచుండెను. పాపము! మల్లిక యాక్రందనము మిన్నుముట్టుచుండెను. చుట్టునున్న గుహాముఖములనివసించుచున్న గుంపువా రందరును మల్లికయేడ్పు విని దుఃఖాక్రాంతు లయ్యిరే గాని, వీరమల్లు భయంకరాకారము గాంచి భీతులై వారివారిగుడారములనుండి బయటకు రారైరి. ద్వారముకడ వెంకోజీమాత్రము గుడ్లనీరు గార్చుచు నిలువఁబడియుండెను. అతఁ డేమి చేయఁగలఁడు? పొట్టకు లేక వీరమల్లు యండను జేరి యాతనిదయాగపమువలన జీవించుచున్న వెంకోజీ యాతని కెదురాడి మల్లికను రక్షింపఁ గలుగునా?

వీరమల్లు కొట్టుచున్న దెబ్బలకు తాళఁజాలక మల్లిక మూర్ఛాక్రాంత యయ్యెను. స్పృహ దప్పి పడిపోయెను. కొరడాదెబ్బల కామె కోమలశరీరము చిట్లిపోయి రక్తము గారఁజొచ్చెను. మల్లిక క్రిందపడి పోయినపిదపఁగూడ నాతఁడు తృప్తి దీరక మరిరెండుమూఁడు దెబ్బలు కొట్టెను. అతనిచేతులు నొప్పిదోఁచుటచేతఁ గాఁబోలు నాప్రయత్నమునుండి విరమించెను. ద్వారముకడ నున్న వెంకోజిని పిలిచి, "వెంకోజీ! దీని నిటనుండి బయటకుఁ బోనియకుము. నే నొకసారి మదరాసు బోయి వచ్చెదను. తిరిగి వచ్చుసరికి యిరువదిదినములు పట్టును. ఈవారము దినములును గుంపుయొక్కభారమంతయు నీయది. నేను లేనిలోటు లేకుండ మనవా రందరకుఁ గావలసిన మంచిచెడ్డ లన్నియు చూచుకొనుచుండుము" అని పలుకుచు నాగుడారము వదలిపోయెను.

'[illegible] [illegible] వదలించిపిదప వెంక[illegible] [illegible] మల్లికను [illegible] [illegible] దడిగి [illegible] మందులు [illegible]. ఆమెకు కొంతసేపు [illegible] [illegible] గావించి[illegible] నామె [illegible] గా చి [illegible] వెంక[illegible] నిచూచి 'దాహము' అనెను. వెంకాక్షి [illegible] యొకగ్లాసుతో పానీయము తెచ్చి యొసంగెను. మల్లిక [illegible] పానీయము [illegible], [illegible] [illegible] సవరించుకొని, 'వెంక[illegible]! వెంకో! నే [illegible] [illegible] [illegible] భరింపజాలను. [illegible]! ఎన్ని దినములని [illegible] [illegible] భరింపగలను? వెంక[illegible]! [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నా [illegible]! అక్కటా! నా [illegible] [illegible] సౌఖ్యము [illegible] [illegible] [illegible] యుండెడు [illegible] బాధించ [illegible], నా [illegible] [illegible] [illegible] గడుపవలసిన దేనా? నా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] నె[illegible] కనుపు [illegible] పోయెను. [illegible] [illegible] [illegible] [illegible]బు [illegible]ముగం గాం[illegible] చూచ్చెను.

కొంతవడికి [illegible] [illegible] [illegible], మల్లికను చేర దీసి, తల [illegible]. '[illegible]! [illegible] [illegible]. [illegible] మెప్పుడు [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] చేయునా! కొంతకాల మోర్చి యుండుము. [illegible] [illegible] [illegible] [illegible] రాక పోవు. [illegible] [illegible]. ఆనందము తప్పక [illegible] [illegible].' అని [illegible] నాగెను.

మల్లి—వెంకా[illegible]! [illegible]! పురుషులప్రణయము చంచల [illegible]. నే [illegible] వదలితినో యానాడే [illegible] నన్ను మరచి యుండును. అతం [illegible] [illegible]వంతుడు. ఆతనికి నావంటి నిర్భాగ్యయువతి జ్ఞాపక ముండునా?

[illegible]—[illegible] [illegible] దాను నిన్ను [illegible] ము.

[illegible]—మరు [illegible] పిల్లమట [illegible] [illegible] లేదా?

[illegible]—[illegible] [illegible] [illegible] దోలును, [illegible] నాగూడ [illegible] [illegible] దేవి.యు [illegible] మునారాధు [illegible] చెప్పి [illegible] ముగ [illegible] లము.

మల్లి—[illegible]! [illegible] పిల్ల [illegible] మెవ్వరు [illegible]? [illegible] [illegible] లాలు [illegible] చియుం [illegible] లనా!

[illegible]—"యీ [illegible] నీకు [illegible] [illegible]! మల్లికా! [illegible] యీ [illegible] [illegible] యిక్క-[illegible] [illegible] [illegible].

వారిరువు [illegible] కొం[illegible] [illegible] [illegible] ఫలి తముగ మ[illegible] [illegible]. మ[illegible]! [illegible] కొంచె మాం[illegible]ను [illegible]" యని [illegible] మల్లికతో నాతఁడు వంట యిల్లు చేరెను.

—•—

ఏడవ ప్రకరణము.

—:O:—

శ్యామలరావు విలుపీడి తిన్నగ లాంచిపై రాజమహేంద్రవరము చేరుకొనెను. నోటిలో నాలుగుముక్క లున్నవా రెచ్చటకరిగినను తిండికి లోటు పడరుగదా! శ్యామలరావు డాక్టరు పరీక్ష పూర్తి గావించినవాఁ డగుటచేత, రాజమహేంద్రవరము వచ్చి తిన్నగ గవర్నమెటు ఆసుపత్రికి పోయి సర్జనుదొరగారిని కలిసికొనెను.

శ్యామలరా వాతని బాగుగ నెరుంగును. శ్యామలరావు డాక్టరు కోర్సు రెండవసంవత్సరము చదువుచున్నప్పుఁ డీసర్జను మదరాసు ఆసుపత్రితో పనిచేయుచుఁ దఱచుగ పాఠశాల కరుదెంచుచుండెడివాఁడు. విద్యార్థు లందరిలో శ్యామలరా వెక్కువ తెలివిగలవాఁ డగుటచే నాసర్జ నాతఁ డనిన నెక్కుడుప్రేమగ చూచుచుండెడివాఁడు.

కుశలప్రశ్నలు ముగియుసరికే సాయంకాల మూరుగంటలు దాటిపోవుటచేత నాసుపత్రి మూసివేసి యిరువురును సర్జనుదొరగారి యింటి కరిగిరి. సర్జను క్రిష్టియ నగుటచే శ్యామలరావు హోటలులో భుజించి మరల యాతనిబంగాళాకు వెళ్ళుసరికే సర్జనుగూడ భుజించి యీవలకు వచ్చెను. ఇరువురును బంగాళాముందుగల పూలతోటలో నమర్పఁబడిన కుర్చీలపై కూరుచుండిరి. తరువాత వారిద్దరు సంభాషణకు ప్రారంభించిరి.

దొర—ఏమండీ! శ్యామలరావుగారూ! మీరిజల్టులు(Result) వచ్చాయా?

శ్యామ—ఇంకా రా లేదండి.

దొర—ఎప్పుడూ రానిది యిల్లా వచ్చా రేమి?

శ్యామలరావు నేత్రము లశ్రుపూరితము లయ్యెను. కొంచెము తమాగి యాతఁడు మదరాసువదలినది మొదలు నాటివఱకు జరిగినవృత్తాంతమును వదలకుండ జెప్పి, "దొరగారూ! మీకడ దాపరిక మేల? జరిగినసంగతిది. మల్లికయెడఁగల నిష్కళంకప్రేమపాశమువలన నే నిలువీడుటకైన నెనుదీయక బయలుదేరితిని. దొరగారూ! పుస్తకజ్ఞానమే కాని ప్రపంచజ్ఞానశూన్యుఁడనగు నే నీవిశాలప్రపంచకంబున నెట్లు చరింపగలుగుదునో యని భయ మగుచున్నది. నాకేదేని దారి చూపెద రనుతలంపున నిట్లు వచ్చితిని." అనెను.

శ్యామలరావు దీనచరిత్ర వినునరికి దొరగారికి జాలి కలిగెను. ఇంచుక సేపాలోచించి, "శ్యామలరావుగారూ! మీ రేమియు దుఃఖింపవలదు. రేపుదయముననే బోర్డు కట్టి ప్రాక్టీసు ప్రారంభింపుడు. పరీక్షాఫలితములతో నీ కేమియు నిమిత్తము లేదు. నావద్ద ప్రస్తుతము రెండువేలరూపాయలు విలువగల మందు లున్నవి. వాని నన్నిటిని తీసికొనుము." అనెను. ఆహా! స్నేహవాత్సల్యము! ప్రియులైన తలిదండ్రులింటినుండి వెడలఁగొట్టినను, శ్యామలరావు కుశాగ్రబుద్ధివలన సర్వజనాకర్షణీయుఁడై యొప్పుచుండుటచేతనేగదా! అన్యదేశీయుఁడు అన్యమతస్థుఁడు నగుసర్జనుకూడ నాతని నాదరించి రెండువేలరూప్యములు పెట్టుబడి పెట్టి యాతనికి జీవనోపాధిమార్గము చూపింపగలిగెను.

ఒక్కశ్యామలరావే గాదు—ప్రపంచకమున నేమానవుఁడైనను, సరియే సన్మార్గుఁడై యున్నచో నాతని కేవిధమయిన లోటును గలుగదు. శ్యామలరావు దొరగారిసలహాపై మఱునాఁడే బజారునందలి యొక కొట్టు నద్దెకుఁ గైకొని యం దాసుపత్రి నుంచెను. క్రొత్త యొకవింత

యనునట్లు క్రొత్తగ మెడికలుపరీక్ష ప్యాసయివచ్చి యుండుటచే నీతఁ డేపాటి ఘనుఁడో చూడవలయునని జీర్ణరోగు లాతనికడ కరుదెంచు చుండిరి. వారు వచ్చినవేళావిశేషముచేతనో లేక శ్యామలరావు ప్రతిష్ఠాపించిన మహూర్తబలిమిచేతనో వచ్చినవా రందరకును వ్యాధులు నివారణ మగుచుండెను. నాలుగుమాసములలోనే శ్యామల రావుగారి పేరు పట్టణ మంతటను వ్యాపించి, యంతటివైద్యుఁడు లేడని ప్రఖ్యాతిఁ గాంచెను.

శ్యామలరావు రాజమహేంద్రవరము చేరిన మరుచటిదినముననే మోహనరావు పోలవరము విడచినపిదప తనతండ్రికిని తనకును జరిగిన సంభాషణాక్రమంబును తా నింటనుండి వెడలఁగొట్టం బడుటయు, రాజమహేంద్రవరము వచ్చి ఏోరగారిసహాయమువలన తా నచట స్వంతముగ నాసుపత్రి స్థాపించుట మున్నగు నన్నియు వ్రాసెను. ఆయుత్తరము చూచుకొని మోహనరావు పరీక్షలు ముగిసినవెంటనే బయలుదేరి వచ్చి తన్నుఁ గలసికొనునని శ్యామలరా వాశ నొందు చుండెను. విశ్వనాథరావుగారుకూడ తన్ను నిందించుచు తనమిత్రున కుత్తరము వ్రాయుటయేగాక—నాతనిస్నేహమువలనఁ దాను చెడి పోవుచున్న ట్లనుమానించి యుండుటచేఁ నాతనిఁగూడ తనయింటఁ గా లిడవలదని నిష్కర్షగ వ్రాయునని యాతఁ డూహించెను. అందుచే నాతఁడు ఖర్చుల కిబ్బందిపడు నేమో యని తలంచి వారంరోజులలో సొమ్ము పంపెదనని గూడ తనమిత్రునికి వ్రాసినయుత్తరమునం దుదహ రించెను. ఉత్తరము వ్రాయునప్పు డాతఁడు సర్జనువోరగారివద్ద పాతిక రూపాయిలు చేబదులు తీసికొని పంపవలయునని తలంచెను. కాని వారము దినము లగుసరికే యాతఁడు సుమారు వైద్యమువలన రెండు వందల రూపాయిలవఱకును సంపాదించెను. ఆతఁ డేరోజు కారోజు

తా నార్జించిన ద్రవ్యమును దొరగారికే యొసంగుచుండెను. మిత్రునికి వ్రాసినట్లే శ్యామలరావు వారమునాటికి ముప్పదిరూపాయిలు మనియార్డరు పంపించెను.

నెలదినములకు మోహనరావు పరీక్షలు పూర్తి యయ్యెను. మోహనరావు విశ్వనాథరావు, శ్యామలరావులు వ్రాసిన రెండుత్తరములు, శ్యామలరావు పంపిన మనియార్డరు మొదలగు నన్నియు చూచుకొని, శ్యామలరావును కలసికొనినపిదప కర్తవ్యమూహింపవచ్చునని తలంచి యాతఁడు పరీక్షలయినవెంటనే బయలుదేరి రాజమండ్రీ వచ్చెను.

మోహనరావును చూచినంతనే శ్యామలరావు పరిమితానందము నందెను. మోహనరావు వచ్చిననాటి పగలంతయు శ్యామలరావు పెద్ద పెద్దకేసులలో పనిచేయుచుండుటచేత మిత్రునితో మాటలాడుట కయిన నవకాశము లేకపోయెను. నాటిరాత్రి మిత్రు లిరువురును భోజనము గావించి చల్లగాలికి వెన్నెలలో కూర్చుండి యిట్లు సంభాషింపఁ దొడంగిరి.

శ్యామ——మోహన్! బహుశః నాయనగారు, నిన్నుకూడ వారింట కాలిడవలదని వ్రాసి యుందు రనుకొందును.

మోహ——అవును వ్రాసినారు. నీవు వ్రాసిన కవరు, నాయనగారు వ్రాసినకవరు రెండును నొకేనాఁడే యందినవి. రెండును నొకే పరి యందుటచే నే నించుక యాశ్చర్యచకితుఁడ నైతిని. మొదట నీవు వ్రాసిన యుత్తరము తీసి చదివితిని. అందలి యొక్కొక్కయక్షరమున కొక్కొక్కకన్నీటిబిందువు రాలెను. శ్యామలరావూ! నిజము చెప్పుచున్నాను. నన్నింటికి రావలదని వ్రాయునేమో యని నీవు సందేహించుచున్నట్లు వ్రాసియుంటివిగదా! ఆవిషయమై నా కిసుమంతయు విచా

రము కలుగలేదు. నీయుత్తరము ముగించినపిదప జనకుఁడు వ్రాసినది చదివితిని. అందలియక్షరము లన్నియు నాకొక్కయింధనమై నా కోపాగ్నిని మరింత రగుల్కొల్పినవి.

శ్యామ—ఆయుత్తరము నీకడ నున్నదా?

మోహ—ఉన్నది.

మోహనరావు లేచి లోనికిఁ బోయి తనపెట్టెలోనుండి యొక కవరును దీసుకొనివచ్చి శ్యామలరావున కొసంగెను. శ్యామలరావు దాని నిట్లు చదువఁ దొడంగెను.

మోహన్!

నీవును శ్యామలరావును గావించిన కపటాలోచనమంతయు దెలసినది. తల్లిదండ్రులు లేనివాఁడ వని నిన్ను దయఁదలంచి నందులకు నాకుఁ బ్రత్యుపకారము బాగుగా చూపితివి. మీరిరువురునుఁ గలసి వర్ణసంకరమున కొడిగట్టితిరా? దొమ్మరిబాలికను శ్యామలరావున కిచ్చి పెండ్లిచేయఁ బ్రతిన దాల్చితివట? ఈరోజుననే శ్యామలరావు నింటనుండి వెడలఁగొట్టితిని. నీవుకూడ మదరాసునుండి బయలుదేరి యిక్కడకు రా నక్కరలేదు. శ్యామలరావును నీవును కలసి యా దొమ్మరిగుంపులో చేరి మీయిష్టానుసారము సంచరింపుఁడు. నీ వింక పోలవరము రా నవసరములేదు.

ఇట్లు,

విశ్వనాథరావు.''

శ్యామలరావుత్తరము ముగించి, 'మోహన్! ఆయన యిట్లు వ్రాయునని సందేహించియే యుంటిని. నాన్నగారు నీకు డబ్బుపంప రనియు నీవచచట నిబ్బంది పడుదురనియుఁ దలంచియే నీకు సొమ్ము పంపితిని.'' అనెను.

మోహ—సరికాని మల్లిక యెక్కడనున్నదో తెలిసినదా?

శ్యామ—తెలియలేదు. నిజముగ నాసుపత్రి ప్రారంభించి నప్పటినుండియు నాకు తీరికయే లేదు. నీవెప్పుడు వత్తువాయని కని పెట్టుకొని యుంటిని.

మోహ—సరే! నేను రేపు బయలుదేరి వారిజాడ లరసి వచ్చెదను. రమ్ము. పరుండము. రాత్రి మయిలుప్రయాణములో నిద్ర లేదు.

వారిరువురును లోనికిఁ బోయి నిదురించిరి.



ఎనిమిదవ ప్రకరణము.

—:o:—

రాజమహేంద్రవరమునఁ బేరెన్నిక గాంచిన ధనవంతులలో సుబ్బారావుగారొకరు. ఆయని యెంతటిభాగ్యవంతుఁడో యంతటి లోభి. కావుననే యాతఁడంతటిదరిద్రమును కూడ బెట్ట గలిగెను. ఆతఁడు విశేషధనవంతుఁడయ్యును నిరంతరభోగి యయ్యును, నాతని భార్య నీరదమాత్రము రోగభూయిష్ఠయై యుండుటచే నాతఁడు నిరంతరంబును వగం బొగులుచుండెను. ఎందఱువైద్యులచేతనో యౌషధశేవగావింపఁజేసెను. అతని నిలువధనములో సగమువరకు నామెమందులకొఱకు వ్రయపరుపఁబడెను. భార్యవ్యాధి కుదురకపోవుటచేత నొకవైపునను కష్టించి కూడబెట్టిన ధనము వ్రయపడిపోయినందుల కొకవంకను యాతఁడు బెంగగొని చిక్కిపోవుచుండెను. ఆతఁడు మదరాసులో కూడ రెండుసంవత్సరములు కాపురము పెట్టి భార్యకు మందులనిప్పించెను. అప్పటికిని యామెవ్యాధి నివారణ కాలేదు. సరిగవాయిట్టిదని కూడ నెవ్వరును సరిగ నిర్ధారణ చేయఁజాలకుండిరి. తుదకు సుబ్బారావుగారు ప్రాణము విసికి భగవంతునిపై భారము వైచి యూరకుండెను.

ఆతఁడూరకున్న నిరుగుపొరుగువారూరకొందురా? శ్యామలరావు పురాణజ్వరములను, క్షయవ్యాధులనుగూడ కుదుర్చుచున్నాడను ప్రఖ్యాతి వ్యాపించినంతనే వారందరాతనిఁ జేరి శ్యామలరావుగారిచే మందిప్పించుమని పోరు పెట్టఁదొడంగిరి. కాని యాతఁడు మందోసంగి యెంతసొమ్ము నిమ్మనునో యనుభయంబున నాతఁడు వెనుఁదీయుచుండెను. కొన్నిదినములు గడచినపిదప పురుషులు చెప్పుటమాని

స్త్రీలు వచ్చి మెల్లగ నాతని భార్యతో శ్యామలరావు గొప్పవైద్యుఁడనియు, చాల వ్యాధుల నివారణగావించెననియు చెప్పఁ దొడంగిరి. ఆమె వారిపలుకు లన్నియు విని విని, యాతనికడ మందు తీసికొనినచో బాగుగ నుండునని తలంచెను. ఒకనాఁడు నాథునిం గాంచి, 'ఏమండీ! యెవ్వరో శ్యామలరావు గారట, చాలగొప్ప వైద్యుఁడట, ఆయనవద్ద కొంతకాలము మందు తీసికొనినచో బాగుగ నుందునేమో" యనెను.

సుబ్బా—మదరాసు జనరల్ ఆసుపత్రి సర్జనుకొరగారికన్న గొప్పవాఁడా? చాలుతే. డబ్బుదండుగయే కాని యేమియు లాభము లేదు.

నీర—పోనిండు. మీరు డబ్బియ్య వద్దు. నాతండ్రిగారు నాకు పెట్టిన కంటె నమ్మి యాదనముతో నేను మందు తీసుకొందును. మీరు వెళ్ళి ఆయనను తీసికొనిరండి.

సుబ్బా—ఆతఁ డింటికి వచ్చి చూచినందులకు ఫీజు చేయునేమో. ముందు పదిరూపాయ లియ్య.

నీర—అక్కరలేదు. ఆయన యింటికి వచ్చినందుల కొక్క పైసయైనఁ దీసికొనరట. మీరు పోయి చెప్పినవెంటనే అద్దెబండిమీద బయలుదేరి వచ్చును. బండిఅద్దెకూడ మన మీయ నక్కరలేదు.

సుబ్బారావుగారు సరే యనిరిగాని నిజముగ నాతనిఁ దోడ్కొని వచ్చినచో చాలధనము ఖర్చు చేయవలసివచ్చునని ఏమేమియో సాకులఁ బన్ని మరినాలుగుదినములు గడపెను. కాని క్రమక్రమంబున భార్యపోరెక్కువగుటచే నాతఁడు తుదకు కొట్టులో బయలుదేరి శ్యామలరావుగారి యాసుపత్రి కరుదెంచి యాతనిఁ దమయింటికి రమ్మని కోరెను. శ్యామలరావు సుబ్బారావుగారి గుఱ్ఱముబండిపై బయలుదేరి సుబ్బారావుగారియింటికి చేరెను.

సుబ్బారావుగారిగృహము వీరభద్రపురములో నున్నది. అది యొక చిన్నమేడ మేడమీాద మధ్య రెండుగదులు, ముందువెనుకల వరండాలును గలవు. క్రింద యిల్లు చాలవిశాల మైనది.

శ్యామలరా వాగృహములోని కరిగెను. ఒకమంచముపై శల్యగతయై పరుండియున్న నీరదను చూచెను. పాపము శ్యామలరావు గుండె నీ రయిపోయెను.

శ్యామ—ఏమండీ! ఏ నె.త కాలమునుండి వ్యాధిపీడితులై యుండిరి?

సుబ్బా—సుమారు పదివత్సరములనుండి.

శ్యామ—ఇంత కాలమువఱకు నౌషధ మొసంగ లేదా?

సుబ్బా—ఇవ్వ కేమి! కొన్నివేలు ఖర్చయినవి. రెండేండ్లు మదరాసులోగూడ నుండి మం దిప్పించినాను అదేమి మొండివ్యాధియో నానాటి కెక్కు వగుచుండెనుగాని తగ్గలేదు.

శ్యామలరా వాశ్చర్య మందెను. సాధారణముగా మదరాసు యాసపత్రికి వెళ్ళినవారు సంపూర్ణారోగ్యవంతులయినం గావలయును. లేదా మరణింపనైన మరణింపవలయును. అంతియగాని వ్యాధి నివారణగాక తిరిగిరారు. అట్లు వచ్చుట కచ్చటివిసర్జనుగూడ యంగీకరింపరు. శ్యామలరావు రోగిదరి కరిగి నాడి పరీక్షించెను. సంపూర్ణారోగ్యమును సూచించుచుండెను. దానితో నాతడు మరింతయాశ్చర్య మందెను. నాడియంతపరిశుభ్రముగ నుండ నామె యిట్లు శల్యావశేష యగుటకు గారణ మేమో యని యాతం డాలోచింపం దొడంగెను. ఎంత యోచించినను యాతనికిం గారణము గోచరింపలేదు, ఏమిా నిర్ధారణ గావించుటకునుం దోచలేదు, అయినను తనయాశ్చర్యమును వెల్లడి కానీయక "సుబ్బారావుగారూ! నాతో రండి మం దిచ్చెదను, రెండుసీసాలు తీసికొని రండి" అనెను.

వా రిరువురును బయలుదేరి యాసుపత్రికి వచ్చిరి. శ్యామలరా వప్పటి కే మేమో నాలుగైదుమందులు కలిపి రెండుసీసాలలోను వేర్వేరుగ పోసి వాని నుపయోగించు విధ ముపదేశించి పంపెను. సుబ్బారావుగారు వెడలిపోయినతరువాత శ్యామలరావు చాలవైద్య గ్రంథములఁ దిరుగవేయఁజొచ్చెను. కాని యెచ్చటను నాతని కిట్టి విచిత్రవ్యాధి యగపడలేదు.

ఆవిధముగా నాలోచించుచుండగా మోహనరావు తత్తర ముతో "ఏమి టట్లాలోచించుచుంటివి! మల్లిక గుంపునుండి పోయినట్లు తెలిసినదా!" యనెను.

ఆకస్మికముగ వచ్చిన మోహనరావును, యాతఁడు పలికిన మల్లిక గుంపువీడిన సంగతియు విని యాతఁడు మరింత యాశ్చర్య మందెను. మోహనరావు వారముదినములకిందటనే మల్లిక వృత్తాంత మరసి వచ్చెదనని చెప్పి వెడలిపోయెను. ఆతఁడిప్పుడే తిరిగివచ్చుటచే నాతఁడు సుబ్బారావుగారి భార్యయొక్క వ్యాధిని గురించిన యాలోచ నము మాని మల్లికనుగూర్చి యాలోచింప వొడఁగెను.

"మోహనరావూ! ఏమంటివి? మల్లిక నేమి చేసెను?"

"ఆమె గుంపులోనుండి పారిపోయిన దట."

"ఎప్పుడు?"

"నాలుగుదినములక్రిందట. ఆమెగుంపువారందరును తలయొకదారిని వెడలిపోయిరఁట. ఆగుంపుకు సంబంధించిన వెంకోజీ యనువాఁడుమాత్రము కానుపించెను. ఆతఁడే నాకీవిషయము లన్నిఁ దెలిపెను."

"మల్లిక యెందులకు వెడలిపోయినది."

'శ్యామలరావూ! ఏమనిచెప్పను? వీరమల్లు కడుదుర్మార్గుఁడని యిదివరకే నీవు వినియుంటివిగదా! ఆతఁడనుదినమును మల్లికను పెండ్లాడుమని నిర్బంధింప సాఁగెనట. ఆతఁడొనర్చుచున్న బాధల నన్నిటిని సంహించుచు యామె యింతవఱకెట్లో కాలము గడుపుచువచ్చెనట వారముదినముల క్రిందట నొకనాఁ డాతఁడు నీవు మల్లిక కొసంగిన యుంగరమును గాంచెనట. దానితో నాతనియాగ్రహ మినుమడించెను. తదాది యాతఁడొసంగుబాధలను భరింపజాలక మరినాల్గుదినముల కామె యర్ధరాత్రంబున నిలువీడి వెడలిపోయిన దట! ఆమరునాఁడే గుంపువారెల్ల మాయ మయ్యిరి. వీరమల్లుకూడ ఏ మయ్యెనో యెవ్వరికినిఁ దెలియదు."

'మోహనరావూ! మిగిలినవారిసంగతి మన కేల? వెంకోజీ మల్లికలక్షేమము తెలుపుము.'

"చెప్పుచుంటినిగదా! మల్లిక యేమయ్యెనో తెలియదు. వెంకోజీని మాత్రము తీసుకొని వచ్చితిని."


'ఏడీ! ఎక్కడున్నాఁడు?'

'సత్రములో నున్నాడు. రమ్మనిచెప్పితిని. ఈసరికి వచ్చుచునే యుండును.'

ఇంతలో వెంకోజీకూడ వచ్చెను. వెంకోజీ శ్యామలరావునకు నమస్కరించి, 'బాబూ! నేచెప్పినంత పనియుఁ జరిగినది. వీరమల్లు పెట్టుబాధలు భరింపలేక మల్లిక యెచ్చటకో పారిపోయినది. మరునాడు గుంపువా రందరనుగూడ నదృశ్యులైరి. వీరమల్లు మల్లిక పారిపోవుటకు నేనే కారణమని పల్కుచు నన్ను కొరడాతో లెక్కలు నొప్పికలుగునటుల బాదెను. తరువాత నాతఁ డేమయ్యెనో తెలియదు. జరిగినది

తరువాత నిన్నటిసాయంకాలమురకుకు మల్లికకై వెదకితిని. కాని లాభము లేకపోయెను ఇంతలో మోహనరావుగారు కనబడిరి. ఆయనయాజ్ఞప్రకారము బయలుదేరి యిటు వచ్చితిని.' అనెను.

శ్యామలరా వాతనిమాట లాలించి, 'మోహన్! ఇప్పుడు కర్తవ్య మేమి?' అనెను. మోహనరావు చేతిగడియారము చూచి పండ్రెండు గంటలైనది. కర్తవ్యము గూర్చి పాలోచింతము. ప్రస్తుతము పరుందము రండు' అనెను. తోడనే వారెల్లరును లోనికిఁ బోయి పరుండిరి.



తొమ్మిదవప్రకరణము.



'ఏమండీ! డాక్టరుగా రింకా రాలేదా!'

'రాలేదు. వచ్చే వేళయింది.'

'అయితే కిటికీతలుపులు తీసి వెయ్యండి. గాలి తగలాలనేకదా మేడమీద వెయ్యమన్నారు నామంచము.'

సుబ్బారావుగారు కిటికీ తలుపులు తెరచిరి. నీరద మంచము దగ్గరే యొకకుర్చీ వేసెను. తాను డాబామీదకు వచ్చి శ్యామలరావుగారి రాకకొఱకు నిరీక్షించుచుండెను.

ఇంతలో నొకబండివచ్చి వారియింటిముందు నాగెను. ఆబండిలో నుండి మోహనరావు శ్యామలరావు దిగిరి. సుబ్బారావుగారు శ్యామలరావును బాగుగ నెరుంగును. కాని మోహనరావునుమాత్ర మెన్నఁడును చూచి యుండలేదు. సుబ్బారావు మేడమెట్లు దిగి క్రిందకు వచ్చి యొకభటుని మేడపై గదిలో మరియొకకుర్చీ వేయుమని చెప్పి యా మిత్రద్వయంబును సవినయముగ నాహ్వానించెను. వా రందరును మేడపై కరిగిరి. మోహనశ్యామలరావు లిరువురు చెరియొకకుర్చీపైఁ గూర్చుండఁ జేసి సుబ్బారావుగారు మెల్లన, 'డాక్టరుగారూ! ఆయన యెవరు?' అనెను.

శ్యామ—ఇతను నా స్నేహితుఁడు మొన్ననే యింజనీరింగు ప్యాసయి వచ్చినాఁడు.

సుబ్బా—అటులనా? ఆయనకూడ నొకడాక్టరుగా రను కొంటిని.

శ్యామ—సరిగాని రాత్రి నిద్ర పట్టినదా?

సుబ్బారావు నీరదవైపు తిరిగెను. నీరద మెల్లగ 'కొంచెముసేపు మాత్రమే నిద్రించితిని.' అనెను.

శ్యామలరావు ఎదుటనున్న గోడవైపు చూచుచు నేదియో యాలోచించుచుండెను. ఆతనికి కూడ నామెవ్యాధి తత్వము బోధపడలేదు. అప్పటికి సుమారు పదిదినములనుండి మందిచ్చుచుండెనుగాని వ్యాధి కుదురుటలేదు. ఆతఁ డట్లాలోచనానిమగ్నుఁడై గోడవైపు చూచుచుండ నాతని కాకస్మికముగ నాశ్చర్యము కలిగెను. చటాలున నాతఁడు కుర్చీపై నుండిలేచి యెదుటనున్న గోడకడ కేగెను. ఆతనిప్రవర్తన మటనున్నవారి కందఱకును యాశ్చర్యము కలిగించెను. శ్యామలరావాగోడకు వ్రేలాడుచున్న యొకచిత్రపటమును తీసెను. అది యొక బాలిక చిత్తరువు. శ్యామలరావా పటమును తదేకదీక్షగ పరికించి యొకటిరెండశ్రుకణంబులు రాల్చెను. కొంతసేపటికి నాతఁడు కనులు తుడుచుకొని, దుఃఖమును లోలోన నణచుకొని గాంభీర్యముతో వరండాలోనికి వచ్చి సుబ్బారావుగారిని పిలిచెను. సుబ్బారావు సూర్యనారాయణరావు నిదురపుచునుఁ బాడ వచ్చి యాయిరువురు కలసికొనిరి.

శ్యామ—ఏమండీ! ఈచిత్రపట మెవ్వరిది?

సుబ్బారావు కన్నీరు నించెను. 'అయ్యా! అది నా ముద్దుపుత్రిక—లేక లేక గలిగిన సంతానము. ఆచిత్తర వామెకు మూఁడవయేటఁ దీయించినది. ఆమె పదియవయేట విషమజ్వరమున కామె తోడులనే సంహారింపఁబడినను. బోలీసువారు కెంతకష్టపడినను వారిప్రయత్నము లన్నియు వ్యర్థమాయెను. ఇక చేయునది లేక మనసు రాయిచేసుకొని యూరకుంటిమి" అనెను.

శ్యామ—ఆపిల్లను జూచి యిప్పటికెన్నిదినము లగును?

సు—పది లేక పదునొకండు సంవత్సరము లగును

శ్యామ—అయినచో నామె జీవించియున్న నిప్పటికి.—

సు—పదునాలుగు, పదునైదు వత్సరముల యీడుగలది యగును.

శ్యా—ఇటు చూడుడు. కుడికంటిలో నేదియో నల్లగ నున్నది అది యేమో చెప్పఁ గలరా?

సు—అవును. అది పుట్టుమచ్చ. ఆపుట్టుమచ్చను జూచినవారందరును యామె చాలయదృష్టవంతురాలని పలుకుచుండెడివారు. కాని దానియదృష్టమునుమాయదృష్టమును మాఱుగఁ బరిణమించెను.

శ్యా—సుబ్బారావుగారూ! కంటిలోనిది నిజముగ పుట్టుమచ్చయే యైనచో మీ రేమియు చింతిల్ల నవసరము లేదు. ఆమె జీవించియే యున్నది. అచిరకాలములో మీపిల్లను మీయొద్దఁ జేర్పఁగలము.

సుబ్బారావుముఖము వికసించెను. తనపుత్త్రిక జీవించియున్నదని వినుటకంటె తండ్రికి కావలసిన దేమి కలదు? అతఁ డాత్రముతో 'డాక్టరుగారూ? ఎక్కడ నున్నది?' అనెను.

'చెప్పఁజాలను కాని జీవించియుండుట మాత్రము యదార్థము.'

మంచముపై పరుండిన నీరద వారి సంభాషణము పూర్తిగ వినఁజాలక పోయినను, ఏకపుత్త్రిక, జీవించియుండుట యనుమాటలు మాత్రము వినఁగలిగెను. ఆపలుకులు చెవులఁబడినంతనే యామె కమితమైన శక్తి యుదయించెను. అంతవఱకు మెల్లగ మాటలాడుచున్న యామెకు గట్టిగ మాటలాడు శక్తి గలిగెను. మంచముపై లేచి కూర్చుండి 'డాక్టరుగారూ' నాకొమార్తె జీవించియున్నదా?' యనెను.

శ్యామలరావు వెనుదిరిగి చూచెను. నీరద మంచముపై కూర్చుండియుండెను. ఆమెను గాంచినంతనే శ్యామలరావామె పుత్త్రికావియోగదుఃఖమున నస్వస్థయై కృశించి పోయినదే గాని నిజముగ వ్యాధి లేదని గ్రహించెను. తోడనే యాతఁడు గదిలో పచారించి తన

శ్యామలరావు లేచి, పంతులుగారూ! ముందు కారిస్టైను పంపండి, నాగుమనుష్యుల నియోగించి మీకు మార్గము వెదకించెదను. అని పలుకుచు మోహనరావుతో బయలుదేరి, వీథిలో తమకొరకు నిరీక్షించుచున్న గుఱ్ఱపుబండిపై వెడలిపోయెను.



శయ్యపై కూర్చుండెను. 'అమ్మగారూ! భయము మానుడు. మీపుత్రిక సంగతియే చెప్పుకొనుచున్నాను. రెండు నెలలకు ముందటనే నీ నామెను చూచితిని. ఆమె జీవించియే యున్నది. ఇప్పుడెక్కడ నున్నదియును దెలుపఁజాలను. కాని యచిరకాలములో మాత్రము మీరామెను వెదకఁ గలరని నొక్కి చెప్పఁగలను.' అనెను.

'నిజమేనా బాబూ! నా సత్యవతి జీవించియున్నదని వా సినుల నోటవిన్నప్పుడే నావ్యాధి మూడువంతులు నివారణ మయ్యెను. దయయుంచి యామెను నా కనులం బడునట్లు చేసినచో నావ్యాధి నిర్మూలనము కాఁగలదు. నాకింక నే మందునను యావసరము లేదు.' అని పరిపరి విధముల విలపించుచున్న నీరదను గాంచి మోహనరావు లోలోన నవ్వ

పదియవ ప్రకరణము.

———:0:———

శ్యామలమోహనరావు యింటికి వచ్చెను. వారిరాకకొఱకు వెంకోజీ నిరీక్షించుచుండెను. వారిరువురును బండిదిగి సావడిలో ప్రవేశించి యాసీనులైన పిమ్మట వెంకోజీ వారిని దర్శించి, 'బాబూ! మల్లిక పోలవరము వెళ్ళినట్లు తెలిసినది.' అనెను.

ఆమాట శ్యామలరావునకు తలపై పిడుగు పడినట్లు తోచెను. ఏ యువతిని తాను ప్రేమించుటవలన చింతింపరాని పరాభవము నొంది యింటనుండి వెడలఁగొట్టఁబడెనో, ఏయువతి యమితధనసంపన్నుని కుమార్తెయయ్యును గాలవశంబునఁ దననిజచరిత్ర మరుగుపడ నల్లరి చేతను గష్టింపఁబడుచున్నదో, యామల్లిక—యామె యాసిన నోడలెల్ల భగ్నమగుటచే బాధపడు విశ్వనాథరావుగారి యింటికిఁ దన కొఱకు వెడలె ననువార్తవిని శ్యామలరావు [illegible] జాలిపోయెను 'మోహన్! మల్లిక జనకునికంటఁ బడిన నాతఁడామెనుఁ గొట్టుటకుఁ గూడ వెనుదీయఁడు. నేను నెన్నుట కీనాడు ముఖ్యావసరమయిన కేసులు చూడవలసియున్నది. వెంకోజీని వెంటఁబెట్టుకొని నీవేగి మల్లిక కేహానియుఁ గలుగకుండ రక్షించి తీసికొని రావలయును.' అనెను.

'సందేహ మేల? అవశ్యము తీసికొని వత్తును. వెంకోజీ యామె పోలవరము వెడలినట్లెఱింగించిన క్షణముననే నేనట్లు గావింపవలయు నని నిశ్చయించుకొంటిని' అని పలికి మోహనరావు తనచేతిగడియారము చూచి 'యిప్పుడు తొమ్మిదిగంట లయినది. ఇక యరగంటలో లాంచి బయలుదేరును. దానిపై బయలుదేరినచో మధ్యాహ్నమునకు వెళ్ళఁగలము.' అని పలికెను.

'భోజనము?'

'అవసరము లేదు. ఏకాఫీయో తీసుకొందుము లెమ్ము. మల్లి కను తిరుగ నిటకు సులభముగఁ జేర్చువరకును నాకు నిద్రాహారము లగత్యము లేదు.'

'మిత్రుఁడా! నీకు నాయెడంగల యభిమాన మద్వితీయము గదా!' యని పలుకుచు శ్యామలరావు పెట్టె తెరచి యందుండి పది రూపాయలు తీసి బల్లమీద నుంచెను. మోహనరా వాసొమ్ముఁ గై కొనుచు, 'వెంకోజీ! సిద్ధముగ నుంటివా?' యని ప్రశ్నించెను.

'సర్వసిద్ధముగ నున్నాను. మీదే యాలస్యము'

వారిరువురును బయలుదేరి హోటలు కరిగి ఫలహారము గావించి కాఫీ తీసికొనిరి. పిదవ వారు లాంచి రేవులోనికిఁ బోయి యట పోలవరము ప్రయాణసన్నాహమునున్న లాంచిపై నెక్కి కూర్చుండిరి. కొలదిసేపటిలోనే యాలాంచి రేవు వదలెను.

లాంచిలో జనము కిటకిట లాడుచుండిరి. మోహనరావుగాని వెంకోజీగాని వారిలో నొక్కనినైన నెఱుంగరు. కాని వారందఱును యేకగ్రీవముగ శ్యామలరావుయొక్క వినయసంపత్తి, యాతనికిం గల వైద్యవిద్యాప్రవేశము మున్నగునవి యమితముగఁ గొనియాడ జొచ్చిరి. ఆపల్కులు వెంకోజీమోహనరావుల కమితానందము గలిగించినవిగాని మధ్యమధ్య మల్లిక జ్ఞప్తికి వచ్చుచుండుటచే వారియానందమున కించుక వ్యాఘాతము గలుగుచుండెడిది.

లాంచి క్రమక్రమమున నొక్కొక్క రేవులోనే యాగుచు దిగు వారిని దింపుచు, యెక్కువారి నెక్కించుకొనుచు ప్రయాణము సాగించి

కట్టకడకు మధ్యాహ్నము రెండుగంటలగుసరికి పోలవరము రేవునకు చేరెను. రేవునకు చేరినంతనే వెంకోజీమోహనరావు లంచఱికంటె ముం దుగ దిగి వడివడిగ నడచుచు గ్రామములో బ్రవేశించిరి. ఉదయము నుండియు భోజనము లేకపోవుటచేత వారిరువు రమితమగు క్షుద్బాధ ననుభవించుచుండిరి. అందుచే హోటళ్ళలో నెచటనైన నన్నము లభిం చునేమో యని ప్రయత్నించిరి. కాని వారియభిమత మీడేరలేదు. అందుచే నాపూటకూడ ఫలహారములతోడనే గడపుటకు నిశ్చయించు కొనిరి.

మోహనరావున కాయూరం జాలమంది స్నేహితులు గలరు, గాని వాదందఱును విశ్వనాధరావుగారు తనపై కల్లరితోడను చెప్పిన లేనిపోనినేరములను విశ్వసించి తన్నాదరింప రేమో యనుభీతిచే గాబో లు నాతండు వారి నెవ్వరిని దర్శింపలేదు, హోటలులో గాఫీయున్నగునవి గైకొని, కొంచెము విశ్రమించినపిదప మల్లికను వెదుకవలయునని నిశ్చ యించుకొని యాహోటలు యజమాని యనుజ్ఞపై నందలి యొకగదిలో మడత మంచము మీదం బరుండెను, పరుండుట తోడనే యాతనికి నిద్ర పట్టెను.

మోహనరావు నిద్రించుట చూచి వెంకోజీ కూడ నిద్రించు టకు యత్నించి యతిప్రయత్నముపై నిద్రింపగలిగెను.

సాయంకాల మయిదుగంట లగుసరికి మోహనరావు మేల్కాం చెను. ఆగదిలోనే నేలమీద కండువా పఱచుకొని వెంకోజీ నిద్రించు చుండెను, నిద్రించుచున్నవానిని లేప నేల యని మోహనరావు తాను ఫలహారము గావించి, వెంకోజీ లేచినపిదప నాతని కేమయినం గావల సిన నొసంగుమనియు తాను తిరిగి వచ్చువఱ కాతని నటనే యుండు మని చెప్పుమనియు హోటలుయజమానితో చెప్పి తాను మల్లికనన్వే

సించుటకై బయలుదేరెను. దారి నడచిన మల్లికఁజూచు లక్ష్యముఁ గలదు? ఆతఁ డాలోచనానిమగ్నుఁడై పిచ్చివానివలె యూరంతయుఁ గలియఁ దిరుగుచుండెను. ఎచ్చటను దానెరిఁగిన మల్లిక జాడ కనుపింపలేదు. తన యం దభిమానముగల కొందరు పెద్దమనుష్యులను మాత్రమే మల్లిక విషయమై ప్రశ్నించెను. వారామె నాఁటిదినముననే మాయమైనట్లును, యామె విశ్వనాథరావును వరించి శ్యామలరావు విషయము కనుంగొన యత్నించుచున్నట్లును చెప్పిరి. అకటా! ఎంతప్రమాదము తటస్థింప నున్నది! ఏకృత్యమువలన మల్లిక కపాయము గలుగునేమో యని శ్యామలమోహనరావులు భయపడుచుండిరో యాకృత్యమునే యామె యొనర్ప సాహసించుటాతనికి హృదయవేదన గలిగించెను. అటనుండి రయంబున నాతఁడు విశ్వనాథరావుగారి యింటివైపు నడచెను. ఇల్లం తయు నిశ్శబ్దముగ నుండెను. నిరంతరమును పరిచారికాగణంబులతోడను ధనాఢ్యుఁడగు విశ్వనాథరావుగారి దర్శించుట కాచుట్టుపక్కలనుండి వచ్చుచుండు యుద్యోగస్థులు, తగుమనుష్యులతోడను నిండియుండి నేత్రానందకరముగ నొప్పుచుండు నాదివ్యభవన మానాఁడు నిశ్శబ్దత వహించి మోహనరావుహృదయమును కలంపసాగెను. వీధిద్వారముకడనున్న పరిచారకుఁడు దక్క నాగృహమున నెవ్వరును యున్నట్లు గాన్పింపలేదు. బహుశః సుశీలా విశ్వనాథరావులు మేడమీఁద యుందురని యాతఁడు భావించెను. తాను వారికంట బడుటఁ తటస్థించినచో వారికోపాగ్ని కింధన మగుట తప్పదని యాతఁ డెఱుంగును. అందుచే ద్వారముకడనున్న సేవకునివలన వారివృత్తాంత మరయవలయునని నిశ్చయించుకొనెను. మెల్లమెల్లన నాతఁ డాభవనమును సమీపించెను. తలవాకిటనున్న సేవకుఁడు మోహనరావును చూచి యాసమాలు పట్టి 'బాబూ! కాలగతి యిట్లు మారిపోయినది.' అని కనులనీరు నించెను

మోహ—ఏమి జరిగినది?

సేవ—ఏ మున్నది? ఏదో కారణము నిరూపించి అయ్యగారు అబ్బాయిగారి నింటనుండి వెడలఁగొట్టిరి. అప్పటినుండియు అమ్మగారు కుమారునిపై బెంగచే మంచము పట్టిరి. ఎందరువైద్యులనో తీసికొని వచ్చి యౌషధ మిప్పించిరి. కాని యిసుమంతయు లాభము కనఁబడ లేదు. గృహపరిస్థితు లిట్లున్నవి. మధ్యాహ్న మెవ్వరో మల్లిక యట వచ్చి శ్యామలరావుగా రెక్కడ నున్నారని నన్నుఁ బ్రశ్నించెను. మేడ మీఁదనుండి యయ్యగా రామాట విని చటాలున క్రిందకువచ్చి, 'ఓసీ! దొమ్మరిముండా! నాకొంప కూల్చుటకు నీ వెక్కడ దాపురించితివి.' అని యింకను యేమేమో నిందాగర్భితవచనంబులఁ బల్కుచు నామెను రెండుదెబ్బలు కొట్టెను. పాప మాయువతి భోరున నేడ్చుచు వెడలి పోయెను.

మోహ—ఆమె యేవైపు బోయెను.

సేవ—గోదావరివైపు బోయినది. ఈసరి కామె తీరము చేరునేమో!

మోహనరా వట నిలువలేదు. రయంబున నాతఁడు గోదావరీ తీరమునకుఁ బరువెత్తెను. అతఁడు పరుగెత్తునప్పు డాతనిపదములు భూమిపై నాన లేదనియే చెప్పవచ్చును.

తీరమును జేరి యాతఁ డానదీసమీపప్రదేశ మంతయుఁ బరికించెను. అప్పటికే పద్మినీవల్లభుఁడు నిజయశశ్చంద్రికల నెల్ల నశియింపఁ జేసికొని యపరాంబుధి మునింగెను. చీకటులు నలుమూలల నలుము కొనుచుండుటచే నాతఁడుచాలదూరము పరికింప లేకపోయెను. మోహనరా

వాతీరము వెంబడి చాలదూరము ప్రవాహమున కెదురుగను వాలుగను గూడ నడచి చూచెను. అప్పుడుకూడ నాతనిప్రయత్న మేమియుం గొనసాగలేదు.

మోహనరావు మొదట తాను చేరిన చోటకుం జేరెను. మల్లిక యెచ్చట కరిగి యుండును? మోహనరావు గమ్యస్థానము చేరుట కాలస్యమయినదా? మల్లిక యీవరకే తనశరీరమును పవిత్రగాంగామా గర్భమున నదృశ్యము గావించుకొని యుండునా? సేవకుని పలుకులే యదార్థములైనచో నట్లు జరుగుట కవకాశము లేదు. వ్యవధి లేదు మోహనరా విట్లాలోచనాపరవశుండై తల్లడిల్లసాగెను మల్లిక నిజముగం బ్రాణత్యాగమే గావించినచో తనమిత్రుని గతి యేమి కావలయును? ప్రేమమయస్వరూపిణియగు మల్లికకొఱ కాతండు గూడ యసువులం గోల్పోవుట నిక్కము, మిత్రుండుకూడ నశించిన పిదప మోహనరా వెవ్వరికొరకు జీవింపవలయును? పెంచినతలిదండ్రుల కానాడే విరోధి యయ్యెను గదా!

తుట్టతుదకు మోహనరావుకూడ యాత్మహత్య గావించుకొన వలయునని నిశ్చయించుకొనెను— కాని కార్యదీక్షాపరుల ప్రయత్నములు వ్యర్థము లగునా? అందునను మోహనరావు పరోపకారచింతతో—యొకప్రాణమిత్రుని కొఱకు—ఒకసుందరీమణి ప్రాణముల రక్షింప యత్నించుచుండ నాతని భగ్నమనోరథునిం గావించుట కాదయామయుండగు పరమేశ్వరుం డనుమతించునా? కల్ల. భక్తపోషణానంద తన్మయుండగు సర్వేశ్వరుం డెన్నడును పాషాణహృదయుండు కానేరడు. ధర్మమార్గావలంబకులకు హాని కలిగింప నేరడు.

మోహనరావునకు సమీపముననే యొకబరువైన పదార్థము దభాలున నీటిలో పడినట్లయ్యెను. ఆశబ్దము మోహనరావు వీనుల సోకి

నంతనే యాతనిహృదయ ముప్పొంగి పోయెను. తనయత్నము సఫల మయినదని యాతఁడు భావింప దొడంగెను.

మోహనరా వాలసింపక నదిలో దిగెను. తనకు నీకిలోతువఱ కాతఁడు వెదకెను. ఏమియు నగుపడలేదు. ఆనిశ్శబ్దగాఢాంధకారబంధు రంబగు నదీమధ్యంబునఁ బుడగల ధ్వని వినఁబడెను మోహనరావు ధైర్యమూని యాబుడగల శబ్దమునుఁ బట్టి యెచటనుండి వచ్చు చున్నవో యచటికిఁ బోయి చూచెను. నదీగర్భమున నాతని కాళ్ళ కొకమెత్తనిపదార్థము తగిలెను. మోహనరా వానందముతో నావస్తు వును చేతులతో స్పృశించెను, అది యొకమానవదేహ మని తెలసి కొనఁగలిగినంత నాతఁడు పొందిన యానందమునకు మేరలేదు ఆమానవ దేహమును నీటిపై కెత్తి మెల్లన తీరము చేర్చెను. ఆవ్యక్తి కాలు చేతులు చల్లగ నున్నవి ఆవ్యక్తిశరీరమున నుష్ణము పుట్టించుటెట్లాయని యాతఁ డాలోచించుచుండ నంతలో నాసమీపమునందలి యొక చేనులో, రైతులు వేసుకొనిన మంట కానుపించెను.

మోహనరా వామానవశరీరమును మోసికొని యానిప్పుగల ప్రవేశము చేరెను. ఆవెలుగున నాతఁ డాశరీర మొకస్త్రీమూర్తియని కూడ గ్రహించి నిస్తులానందము నందెను, తనభుజముపై నున్న సేలం రుమా లాయువతికి చుట్టఁబెట్టి యానిప్పుసెగ నామె శరీర మంతయు కాచుట కారంభించెను. కొంతవడి కామె కదలుట కారంభించెను. ఆమెకు తెలివి వచ్చెను, "అయ్యో! భగవంతుఁడా! నాహృదయమున కింకను శాంతి యొనగూర్పవా" యని పలికి యామె యూరకుండెను.

మోహనరా వాపొలముకాపుకడ నున్నమంచినీటి నామెచే త్రావించెను. ఆస్త్రీ పానీయమును గ్రోలి కనులు తెరచి, యెదుట

నున్న మోహనరావును గాంచి, "ఓయీ! నీ వెవ్వఁడవు? నా సౌఖ్యము భంగము గలిగించి, శాశ్వతానంద సంధాయక మగు నా మరణప్రయత్నమునుండి దప్పించి, మరల నన్నీ దుఃఖమయప్రపంచమున కేలఁ గొని వచ్చితివి? అక్కటా! దైవమా! పవిత్రప్రేమానుభవానందమునకు స్వతంత్రత లేకున్న పోనె— మరణించుటకు గూడ స్త్రీకి స్వాతంత్ర్యము లేదా" యనెను.

మోహనరావామె నేత్రద్వంద్వమును పరీక్షించెను. శ్యామలరావుతో సుబ్బారావుగారు చెప్పిన దక్షిణనేత్రమునందలి పుట్టుమచ్చ స్పష్టముగ గాన్పించుచుండెను. ఆపుట్టుమచ్చను దర్శించినంత మోహనరావు సంతోషసాగరమున నోలలాడసాఁగెను.

"మల్లికా! ఆత్మహత్య గావించుకొని నీయొక్క జీవమున కానందము గలిగించుకొనవలయునని తలంచితివి గాని— నీమరణ మెన్ని జీవుల హత్య మొనరించునో యెఱుంగజాలవైతివి? ఇన్ని జీవహత్యలకుఁ గారణముగ నున్న నీజీవితమునకు మరణానంతరమున గూడ శాంతి, యానందము చేకూరునని నమ్మెదవా? నాతో రమ్ము నీకొఱకు కొనయూపిరితో శల్యావశిష్టులై యున్న నీతలిదండ్రులకును, నీకొఱకు స్వగృహారామక్షేత్రాదులను, స్వబంధువులను, తుదకు తలిదండ్రులనుగూడ త్యజించి నిన్ను వెదకుటకై యహర్నిశాదు లత్యంతదుస్సహాయతనము లాచరించుచు, పరితపించుచున్న శ్యామలరావునకును నానందము చేకూర్చుము. వీరమల్లొసంగుబాధ లన్నియు నీపరమదయాస్వరూపుని యనురాగభూయిష్ఠ వచనంబుల నించుక శాంతింపఁ జేసుకొని తృప్తి నొందుచుండెడి దానవో యా వెంకోజీ కూడ యిచ్చటనే యున్నాడు నీవు గృహమునుండి పాఱివచ్చినదాది యాతఁడు నిద్రాహారము లెఱుఁగఁడు.

మోహనరావు పలుకు లమృతప్రాయములై చెవులకు సోక మల్లిక యానందించుచుండియు నంతలో నేలకో హృదయమున సందేహము దోప ననుమానభూయిష్ఠవదనముతో "అయ్యా! మీ రెవ్వరు? నాకు చాల ననుమానముగ నున్నది" అనెను.

మోహనరావా ప్రశ్న కాశ్చర్య మందెను. కష్టకాలమున నెదుటఁ గనబడెడి ప్రతిపదార్థమును శత్రువుగనే దోచును. దుఃఖ పూరితయై యున్న మల్లిక మోహనరావు ననుమానించుటలో తప్పు లేదు. మోహనరావు మాటలతో నామె కానందము, నమ్మకము గలిగింపఁ జాలఁడని యాతఁడు గ్రహించెను. తనప్రక్కనున్న కాపు వానివైపు దిరిగి "ఓయీ! న న్నెరుంగుదువా?" యనెను.

ఆకాపువాఁడు బాగుగ పరీక్షించి చూచి, "బాబూ! మీరా! ఎప్పుడు వచ్చారు? శ్యామలరావు బాబుగారెక్కడున్నారు. పాపము. తండ్రి కొంపలోనుంచి లేవగొట్టాడు" అనెను.

„అసంగతు లన్నియు తరువాత చెప్పెదనుగాని నీవూరిలోని కేగి సరవయ్య హొటలులో వెంకోజీ యనువృద్ధుఁడున్నాడు. అతనిని నేను రమ్మంటి నని చెప్పి యిచ్చటకు ఎసికొని రావయులను."

"చిత్తం బాబు!"

ఎవరు రమ్మన్నారని చెప్పెదవు"

'సరిసరి మెరగనా? విశ్వనాధరావుగారి రెండోకొడుకు మోహ న్రావుగారు రమ్మనానరని చెప్పుతా'

కాపు వెడలిపోయెను. వారిరువురకుఁ జరిగిన సంభాషణము

కొసంగెను.

మరునాఁడుదయముననే వారును వృద్ధుని గాంచిపి రాజమండ్రి చేరిరి. వారికొఱ కెదురుచూచుచున్న శ్యామలరావును కలిసికొని యటనుండి బయలుదేరి ఒకగుఱ్ఱపుబండిపై సుబ్బారావుగారి గృహమున కరిగిరి.

నీరదాసుబ్బారావుగార్లు చిరకాలమునకు వచ్చిన నాల్గు వర్షముల వయసున దమ్ము విడిచనిన యేకపుత్రిక మల్లిక—కాదు కాదు. వారికి నాఁడు ఆను మనకన్నాక్రమముగు మాతృస్నేహ మల్లిక—సత్యవతిని గాంచి యానందభాష్పముల గార్చుచు, నామెను రక్షించి తెచ్చిన శ్యామల మోహనరావులను వెంబడించి వేనోళ్ళ స్తుతింప సాఁగిరి.

మల్లికకు గూడ నమ్మక ముదయించెను. తన్ను ప్రత్యక్షము ఖిస్తునుండి దప్పించిన యాతఁడు తనమనోహరుని సాదృశ్యము మోము భావించెను.

పదినిముషములలో కాపువాఁడు వెంకోజీతో సహ ప్రత్యక్షమయ్యెను. వెంకోజీ మల్లిక నెఱుఁగుట కొంత గాలించునాఁడు. 'మల్లికా' ఎన్నాళ్ళకు కానుపించితివి! మూనాళ్ళదినములు పిల్లయుగ ములవలె తోఁచెనుసుమా'

“తాతా! యీనకష్టములు నిక్కెము నని తెలియదు.”

మోహనదాసు వారి సెలవుపై నాలుగు నలంకరించుట చేసెను. బజారునుండి యొకటెలుపురంగుల చీర కొనిపించి తెచ్చి మల్లిక

ఉపసంహారము.

———:0:———

'కుమారీ! ఎన్నిదినములకు మాపుణ్యము ఫలించినది! నిన్నుఁ గాంతుమని కలనైనఁ దలంపలేదు.'

'అమ్మా! ఇదంతయు శ్యామలరావుగారి నిస్తులానురాగ మహిమ. నాజీవనసముద్రవంబున నాశ్యామలరావు ననునావ యొక్కటి యాధారము గనఁబడకున్న నీసంకేవీరమల్లోసంగుచున్న విపత్తరంగ ముల మధ్యఁబడి ప్రాణముల గోల్పోయి యుందును సుమా! ఆయన నాకొఱకు గృహారామక్షేత్రాదులను, తల్లిదండ్రులను గూడ విడువ వలసివచ్చెను. అయినను ఆమహాత్ముని కరుణావేశము నాయందు ప్రసరించుటచేతనే యింతకాలము మనియుంటిని.'

"అమ్మాయీ! వెంకోజీ యెవ్వరు?"

"అతఁడుకూడ వీరమల్లు గుంపులోనివాఁడే. అయినను వీరమల్లు డెంతటి పాషాణహృదయుఁడో వెంకోజీ యంతదయాస్వరూపుఁడు, అనుదినమును నాకష్టసుఖముల నరయుచు, నాకుం గావలసిన వెల్ల సమ కూర్చుచు, నన్నానందింపఁ జేసినమహానుభావుఁడు, అతఁడే శ్యామల రావుగారితో నాకుఁ బరిచయము గలిగించెను."

'సరికాని శ్యామలరావుగారి స్థితి యెట్టిది?"

"ఎందుకొఱకు?"

"ఏమియు లేదు."

"ఆయనజనకుడు పోలవరము సమీపమునందున్న యొకజమీం దారి, లక్షాధికారి, ప్రస్తుతము శ్యామలరావుగారుమాత్రము ప్రీతి యమైన సమస్తయైశ్వర్యములను త్యజించి యిచట కరుదెంచిరి."

"ఏమిచేత వదలివేసిరి?

"ఏమో! ఆనివరములు నాకుం దెలియవు. వెంకోజీ నడుగుదుము."

మల్లిక—కాదు కాదు—సత్యవతి శ్యామలరావు గృహము వీడుటకుం గలకారణము తనయొక్క తాతనికిం గలనిస్తులానురాగమని బాగుగ నెరింగియుండి యావిషయ మామె స్వయముగ నెరింగింపం జాలకపోయెను. వెంకోజీ సత్యవతీశ్యామలరావుల ప్రణయప్రవాహ మునుం బూర్తిగ నెరింగినవాం డగుట వారిదాంపత్యము సుస్థిరంబగునం బొసగించు నని విశ్వసించి యుండెను.

"వెంకోజీ డాక్టరుగారివద్దకుం బోలేదా?"

'లేదు. క్రింద సావడిలో నున్నాడు.' అని పలికి సత్యవతి లేచి వడివడిగ మెట్లు దిగి క్రిందకు వచ్చెను. సావడిలో వెంకోజీ యొక్కడే కూర్చుండి కునికిపాట్లు పడుచుండెను. సత్యవతి పిలచిన 'తాతా' యను పిలు పాతనికి తెలివి గలిగించినది.

"మ—సత్యవతీ! ఎందుకు?"

'నద్దుకొన నక్కరలేదు లే. నే నితరుల కెట్లయినను నీకును శ్యామలరావుగారికి మల్లికనే నన్ను మీ రిరువురునుంగూడ మల్లిక యని సంబోధించుటయే యానందము."

వెంకోజీ యూరక యామెనైపు చూచుచుండెను. సత్యవతి చిరునగవుతో నాతని సమీపించి ప్రక్కనే కూర్చుండి యాతనికురులు నిముఱుచు, ,,తాతా! ఇప్పుడు నాభావిజీవితసౌఖ్యమంతయు నీచేతులలోఁ బడినది.'' అనెను.

,,అదెట్లు?''

,,నీ స్నేహితులైన నాతలిదండ్రులకు చెప్పి మావివాహము—''

,,ఇంతియే గదా.''

,,మాయమ్మ నిన్ను పిలుచుచున్నది. ఇప్పుడీవిషయమే ప్రసంగించు ననుకొందును.''

,,ఎక్కడ నున్నారు?''

,,మేడమీద''

,,నీ విచ్చటనే యుండుము. నే నన్నియుఁ జక్కఁజేసివచ్చెదను.'' అని పలికి వెంకోజీ మేడమీద కరిగి సీరదకు నమస్కరించెను

,,వెంకోజీ నీవు నాకుమా ర్తె నన్నివిధంబుల నాదరించినవాఁడవగుట మాకు ముఖ్యుఁడవు. నిన్ను గొన్ని ప్రశ్న లడుగ బిలచితిని. ఆబల్లపై కూర్చుండుము.''

'అమ్మా! వలదు. నేను మిముఁబోలు నైశ్వర్యవంతులతో సమానముగ గూరుచుండుట కర్హుఁడ గాను క్రింద కూర్చుండెద.

వెంకోజీ కూరుచుండెను.

'శ్యామలరావుగారిని వారితండ్రి యింటినుండి యేల వెడల గొట్టెను?'

అమ్మా! మీకడ దాపరిక మేల? మల్లిక — మీకుమార్తె గృహపుష్పవీరిలో ప్రవీణురాలు. ఆమె వీరమల్లు యనీన మెట్లున్నో నాకుఁ దెలియదు. వీరమల్లు మాత్రము మల్లిక నెంతయు గారాబంబునఁ బెంచెను. మల్లిక యౌవనోదయము నంతనేమల్లికావీరమల్లుల మధ్య నభిప్రాయభేదములు గలిగినవి. వీరమల్లు మల్లికను ప్రేమించి యామెచే నిరసింపబడియెను. క్రమముగ నామె శ్యామలరావును ప్రేమించు టెఱింగెను. మల్లిక శ్యామలరావును ప్రేమించుటకు గలిగిన యవకాశముకూడ దెల్పెదను వినుము. ఒకనాఁడు వీరమల్లు విశ్వనాథరావుగారి యింటిముందు ఆట యేర్పఱచెను. అప్పుడు సత్యవతి యశ్వారోహిణియై తనయసమానన్ని పుణ్యమువలనఁ బ్రేక్షకుల నానందింపఁ జేసినది. ఇది ఇప్పటి కొకసంవత్సరము క్రిందటి మాట. అప్పుడు శ్యామలరావుగారు మీకుమార్తె సౌందర్యమునను ఐశ్వర్యమునందు మక్కువగ నెన్నమెవృత్తాంత మడిగెను. అతని యభిప్రాయమును గ్రహించి నిర్భాగ్యురాలగు మల్లిక యట్టియుదారగుణోత్తరుని వారిఁబడసిన సుఖంపఁగలదని భావించి యామె దీనచరిత్ర మంతయుఁ దెలిపి యామెను రక్షింపుమని ప్రార్థించినది. అతఁడును మల్లిక తనబహిఃప్రాణమనియు, మల్లికసౌఖ్యమునకు తాను ప్రాణత్యాగమైన నొనరింతుననియు ప్రతిజ్ఞ గావించెను. నాఁడుమొదలు నెలదినములవర కనుదినమును శ్యామలరావు మాపాకకడ కరుదెంచుచుండెను. అమ్మా! అప్పటి మల్లికా,శ్యామలరావుల యన్యోన్యానురాగము,వారిసరోల్లాపములు నా కమితానందము గూర్చినవి. తరువాత మల్లిక శ్యామలరావును ప్రేమించు టెట్లో గ్రహించి వీరమల్లాయూరు వదలి ద్వారపూడి సమీపమునకుఁ బోయెను."

"మేము వెడలిపోయిన పిదప విశ్వనాథరావుగారు, తనకుమారుఁడొకదొమ్మరిపిల్లను పెండ్లాడ నున్నాడని విని కోపంబున నాతని నింట నుండి వెడలఁగొట్టెను. శ్యామలరావుకూడ యిలువిడుటకైన సంగీకరించెను. మల్లికయందు లగ్నమైన తనయనురాగమును మరలించుకొన సాహసింపలేదు. ఇప్పటికిని వారియనురాగ మభివృద్ధిగాంచుచునే యున్నది."

ఇంతలో సుబ్బారావుగారుకూడ యచ్చటకు దెంచిరి.

నీర—వెంకోజీ! ఇప్పుడు విశ్వనాథరావుగారు మా సంబంధమున కంగీకరించునా?

వెంకో—నిరభ్యంతరముగ.

సుబ్బా—విశ్వనాథరావుగా రెవరు?

వెంకో—శ్యామలరావుగారి తండ్రి—మల్లిక మామగారు.

సుబ్బా—సత్యవతి కిష్టమేనా?

వెంకో—ఆమెయే స్వయముగ నీసంబంధము స్థిరపఱచుకొనినది. మీరు విశ్వనాథరావుగారి కొక శుభలేఖ వ్రాసి పంపుఁడు.

సుబ్బారావు వల్లెయని శుభలేఖ నంపెను.

సుశీలా మాధవరావులాశుభపత్రిము చూచి, కుమారుఁడు మల్లికపై విరక్తి బూని సత్యవతిని పెండ్లాడ నంగీకరించినందులకు సంతోషించిరి. కాని, సత్యవతియే మల్లికయని పాపము వారి కెట్లు తెలియును?

♦ ♦ ♦ ♦

ముహూర్తదినమున కందఱు బంధుగులును వచ్చిరి. శ్యామలరావున కన్నివిషయముల మోహనరావొక్కఁడే సహాయభూతుఁడుగ నుండెను. తెల్లవారినచో వివాహ మనగానే సుశీలా విశ్వనాథరావులు రాజమహేంద్రవరము వచ్చి శ్యామలరావుగృహమున కరిగిరి. శ్యామల

మోహనరావు లిరువురును తలిదండ్రులకు నమస్కరించి, "తల్లిదండ్రు లారా! ధన్యులము." అనిరి. వారును యాదరసహితులై నాలింగన మొన రించుకొని యానందించిరి.

మాధవరావుగారి రాకవిని సుబ్బారావుగారు కారుపై బయలు దేరి శ్యామలరావు గృహమును జేరుకొనెను. మాధవరావుగారు సుబ్బారావుగారి కొడుకును గాంచి యుండని కారణమున మోహన రావు తెలియజేయువఱకును వారిరువు రొకరినొకరు తెలిసికొనలేక పోయిరి. అందరును కలసి శ్యామలరావుగారి భాగమున కరిగి వరండాలోని కుర్చీలపై కూర్చుండి యిట్లు సంభాషింప నారంభించిరి.

సుబ్బా—మాధవరావుగారూ! మాకోరిక నిరాకరింపకుండ మా యాతిథ్య మీరపేక్షించినందులకు సంతోషము.

మాధ—అంతయు భగవత్సంకల్పితము.

సుబ్బా—మేము చాలధన్యులము. రాజమహేంద్రవరమున నమితవిఖ్యాతిగాంచి మిక్కిలి గౌరవప్రతిష్ఠల నార్జించిన శ్యామలరావు నాకుమార్తెయగు సత్యవతిని వివాహమాడ నంగీకరించినందులకు ధన్యుడనైతిని.

మాధ—మరియొక విషయమును. మా శ్యామలరావు మీ కుమార్తెను వివాహమాడుట కంగీకరించుట చాలశోచనీయము.

మోహ—తండ్రీ! ఏమిట్లు పలుకుచుండిరి?

మాధ—ఎఱుగవా? శ్యామలరావు మల్లికయను దొమ్మరి పిల్లను ప్రేమించుట—తత్ఫలితము సమస్తైశ్వర్యములను గోల్పోయి యింటనుండి వెడలఁగొట్టబడియు వానిపట్టు విడువలేదుగదా?

మోహ—ఇప్పుడు పాతప్రేము వదలెనా? నిశ్చలప్రేమ కెన్నడు నంతరాయము కలుగదుగదా!

మాధవరావు తెల్లబోయెను. అతని నివ్వెరపాటు గాంచి సుబ్బారావుకూడ భీతాత్ముం డయ్యెను. మల్లికయే సత్యవతియని యెరింగినచో మాధవరావు వారితో సంబంధమును నిరాకరించునేమో యని సందేహింపసాగెను. అతం డాలోచనా నిమగ్ను డయ్యెను. అంతలో మరల మనసు కుదురుపఱచుకొనెను. శ్యామలరావు మల్లికను ప్రేమించుటచేతనే యింటనుండి వెడలగొట్టబడియెనుగదా. అట్లయ్యును అతడు మల్లిక—హీనకులజగా నున్నప్పుడే—యామెకొఱకు కట్టి యిక్కట్లు బడసినప్పుడు, మల్లికయే సత్యవతి యనియు, నందుననొక భాగ్యసంపన్నుని కుమార్తెయనియును దెలసినప్పుడు శ్యామలరావామెను పితాజ్ఞపాలనకై సత్యవతిని నిరసించునా? కల్ల. శ్యామలరావు యిష్టపడినప్పుడు మాధవరావుతో నాతని కేమిపనియున్నది? మోహనరావేమో పలుకనుంకించుటచే సుబ్బారావుగా రూరక యేమిజరుగునో యని చూచుచు నూరకుండెను.

మోహ—తండ్రీ! మన్నింతురుగాక! సత్యవతి చరిత్ర చాల గలదు. మల్లికయే సత్యవతి. ఆమె యిప్పుడు దొమ్మరిపిల్ల గాదు.

మాధ—చిత్రముగా నున్నది. బావగారూ! మీకుమార్తె యీ దొమ్మరివాళ్ళవద్ద కేల పోయినది?

సుబ్బా—చెప్పెదను వినుడు. సత్యవతి నాకుమార్తె లేకలేక యామె నాగర్భమునం బుట్టి మాదంపతుల యనురాగలత కాశ్రయమై పెరిగినది. కాని. మాయానంద మచిరకాలములోనే యంతరించినది. ఆనంద మంతరించుటయేగాక మమ్ము దుర్భర మహాదుఃఖము చుట్టుముట్టినది.

మాధ—ఏమయినది?

సుబ్బా—చెప్పెద నాలింపుడు. సత్యవతిని మేము నాలుగు వత్సరములుమాత్రమే పెంచితిమి. ఒకనాటిరాత్రి సత్యవతి నయ్యా

లలో బరుండబెట్టి మేమాతొట్టికిరువంకల మంచముపై బరుంటిమి. రాత్రి పదిగంటలవఱకును యేదో లోకాభిరామాయణమును ముచ్చటించుకొనుచు పిదప పరుంటిమి. మాకు గాఢనిద్ర పట్టినది. తెల్లవారి చూచుసరికి సత్యవతి తొట్టిలో లేదు.

మాధ—ఏమయినది?

సుబ్బా—ఎవరో తస్కరించిరి.

మాధ—ఇంట నెవ్వరును లేవలేదా?

సుబ్బా—ఉన్నారు. అందరును నిద్రించుచునే యుండిరి. బంధింపఁబడిన తలుపులు బంధింపఁబడియే యున్నవి.

మాధ—అయినచో దొంగలెట్లు లోనఁబ్రవేశించిరి?

సుబ్బా—నాకుఁ దొలుత నేమియు బోధపడినదికాదు. కాని, నేను మేడమీఁదకుఁ బోయి చూచుసరికి మాత్ర మొక పిడుపైన త్రాడు మేడనుండి భూమివఱకుఁ గ్రిందకు వ్రేలాడుచుండెను.

ఇంతలో నెవ్వరో శ్యామలరావుగారి కొఱకువచ్చి ద్వారమునకడ వేచియున్నారని భటుడువచ్చి తెలిపెను. సత్యవతి పూర్వచరిత్ర మాలింపవలయునని కుతూహలము శ్యామలరావు హృదయమున పెనఁగొనుచున్నను యాతఁడు పోకతప్పినది కాదు. శ్యామలరావు క్రిందకు బోయి మరల నచిరకాలములో పైకివచ్చి 'నాయనగారూ! అత్యవసరముగ నొకరోగిని చూడవలసి యున్నది. త్వరలోనే తిరిగి వచ్చెదను.' అని పలికి ప్రత్యుత్తరము కొఱకుగూడ నిరీక్షింపకుండ శ్యామలరావు వెడలిపోయెను. మరల సుబ్బారావుగారిట్లు ప్రసంగింప నారంభించిరి.

సుబ్బా—ఆత్రాడుఁ గాంచినంతనే చోరు లాత్రాటిసహాయమున లోనఁబ్రవేశించి సత్యవతి నెత్తికొని పోయి యుందురని తలంచితిని.

చలాకీపిల్ల

మాధ—ధన ధాన్యాదుల వదలి పసిపిల్లల దొంగిలించుట యేల?

మోహ—అవును, అక్కడక్కడ కామాంధులై చోరులు యువతుల నెత్తికొని పోవుట కలదుగాని, పసిపాపల తస్కరించుట యెన్నఁడును చూచియుండలేదు.

సుబ్బా—నేనును నిదియే సందేహించితిని. కాని, మాసత్యవతి చెప్పినసంగతులను బట్టిచూడగా నా దుర్మార్గుఁడు పసితనంబుననే మనోహరాకారముననొప్పుచున్న మాబిడ్డ పెద్దదయినచో జగన్మోహిని యగుననియు, నప్పుడామెను పరిణయంబై సుఖంపవచ్చుననియు తలంచి యట్లు గావించెను.

మోహ—పాపము! సుఖ మలవడ లేదుగాని—సత్యవతిని పెంచి పెద్దఁజేసి విద్యాబుద్ధులఁ గరపుటకు పడిన శ్రమ మాత్రము మిగిలి పోయినది.

మాధ—వీరమల్లు మీకుమార్తెను గాంచుట యెట్లు సంభవించినది.

సుబ్బా—సత్యవతి తస్కరింపబడుటకు రెండు దినములకుఁ బూర్వము మావీధియందు దా వీరమల్లు ఆట ప్రారంభించెను. నేను సత్యవతి నొడిలో కూర్చుండబెట్టుకొని వీధియరుగుమీద పడకకుర్చీలో కూర్చుండి యుంటిని. వీరమల్లు ఆటసమయమున గూడ సత్యవతివైపు చూచుచునే యుండెను. కాని, ఆటను చూచుటయందు కుతూహల ముతో నున్నందున నేనాతని చర్యను గనిపెట్టఁజాలక పోయితిని. నే నాతనికి బహుమాన మొసంగుసమయమునగూడ నాతనిదృష్టి సత్యవతి మీదనే యుండెను. అప్పుడు చూచిన చూపులే యాతని నీఘోర మొనరింపఁ జేసినది.

మాధ—ఆహా! కాలమహిమ. పూర్వము చోరత్వ మన నేమో యెరుంగని మనుజులు క్రమముగ చోరత్వము అనగా ధనమును, మరి కొంత కాలమునకు మనుజులను కూడ తస్కరించుట నేర్చుకొనిరి.

మోహ— తండ్రీ! కాలవృత్తి మట్లున్నది. ఏమి చేయ గలము?

సుబ్బా—బావగారూ! జరిగినవిషయ మిది. ఆతీరున నాదిన మున సత్యవతిని తస్కరులెత్తుకొనిపోయిన మరుదినముున నాస్నేహితుల ప్రోత్సాహమున బోలీసువారికి తెలియపఱచితిని. వారు నాల్గుమాస ముల వరకును చాలశ్రద్ధగా పనిచేసిరి. పిదప నేకారణముచేతనో గాని వారంత శ్రద్ధగ పనిచేసినట్లు లేదు. నిజముగ వారుపనికూడ చేయలేదు. అప్పటికి సుమారు నాలు గైదువేల రూప్యములు వ్యయపఱచితిని. నాకుకూడ విరక్తి జనించెను. కుమార్తె కొఱకు విచారించుచు నిష్ప్రు హతో నూరకుండవలసిన వాఁడ నైతిని.

మాధ—మీరు మల్లికను జూచి సత్యవతియని గ్రహించితిరి.

సుబ్బా—నాకుమార్తె తస్కరింపబడుటకు వారమునకు ముందు నేనును, నాభార్యయు, పుత్రికతోఁగూడ ఫొటో, తీయించు కొంటిమి. మాయింట నస్వస్థత గలుగుటయు, శ్యామలరావు వైద్య మొనర్చుటయు సంభవించెను. సత్యవతి పెద్దదై నను ముఖకళలయందు మాత్రము మార్పు జనింపలేదు. శ్యామలరావు ఫొటోయందలి సత్య వతినిగాంచి యామె వృత్తాంత మడిగి తెలిసికొనెను.

మోహ—అప్పుడే శ్యామలరావువలన నావార్త నాలించి నేను బయలుదేరి మల్లికను గాంచవలయునని యత్నించి విఫల మనోరథుఁడ నైతిని. తుదకు పోలవరము వచ్చి యాత్మహత్య గావింప యత్నించుచున్న మల్లికను రక్షించి సుబ్బారావుగారి గృహమున చేర్చ గలిగితిని.

[illegible]—రావుగారూ! మలిక చరిత్రము చాల పవిత్రమైనది. [illegible]దాంధచే నామె నిశ్చలప్రేమ తెలిసికొనజాలక కొలంది దినములకు బూర్వమేయామె పోలవరము నాయింటి కరుదెంచినప్పు డామెను తిట్టితిని. దుర్భర నిందా లాపముల నొప్పించితిని. నానిష్ఠురాలాపములే పావమాసాధ్వి నాత్మహత్యకు బాల్పడ జేసినవి గాబోలును.

సుబ్బా—అదేమిమాట! మీమాటలకేమి. దానిదుర్దృష్ట మట్లు గావింపఁజేసినది.

మాధ—ఏది యెటులున్నను మల్లిక యదృష్టవంతురాలు. ఆమె ప్రేమ నిష్కళంకమైనది. అట్టి మహాసాధ్వి లోకమున నెందును గాంచియుండలేదు. నేనొనర్చిన నిందాలాపములకు భవత్ప్రీతి నిక్షమార్పణ ప్రార్థింపవలయును.

సుబ్బా—ఏమమాట! మీరీపిపాహమును జయప్రదముగ నెరవేర్చుటయే మాకందర కానందము.

వారిట్లు మాటలాడుచుండగనే శ్యామలరావు తిరిగి వచ్చెను. అప్పటికి కాలాతీత మగుటచే సుబ్బారావుకూడ మాధవరావాదు లకడ సెలవుగైకొని వెడలిపోయెను.

ముహూర్తము సమీపించెను. సుబ్బారావు గృహమును, శ్యామలరావు గృహమునుగూడ బాగుగ నలంకరింపఁ బడియెను. శ్యామలరావున కన్నివిధముల మోహనరావే చేదోడువాదోడుగానుండి యావివాహ కార్యమంతయును జయప్రదముగ కొనసాగించెను.

♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦

"మల్లికా! నిన్నిప్పు డేమని పిలువవలయును?"

మల్లిక మాటలాడలేదు. మునుసిగ్గుచే నామె తలవంచుకొని యుద్యానవనమునందుగలతిన్నెపై గూర్చుండి యుండెను."

'మల్లికా,యని పిలతునా?

'మీయిష్టము.'

'అట్లుకాదు. నీవెటుల పిలువుమన్న నట్లు పిలుతును.

'దాసీయని పిలువుడు,'

'మల్లికా! అట్లుగాదు. నీవు నాపాలిటి భాగ్యదేవతవు. నాబహిః ప్రాణమవు. ఏదీ ఒక్క మందహాసము.

అప్రియత్నముగ మల్లిక పెదవులపై లేనగవు తాండవించెను. శ్యామలరావు చటాలున బోయి యామెను గాగిలించుకొనియెను. ఆనూతన దంపతు లాలింగనానంద రసముల నోలలాడుచు నల్లంత కాలముండిరో తెలిసికొన జాలకపోయితి. నిర్మలానురాగ బద్ధులకు కాలము తెలియదుగదా! ఇంతలో సాయంకాల మగుటచే వారిరువు రును గృహాభ్యంతరమున కరిగిరి.

మల్లికా శ్యామలరావు లానందమున నోలలాడుచుండిరి. శ్యామల రావామెను మల్లిక యనియే గాని సఖ్యవతీయని యెన్నడును పిలచి యెరుంగడు.

వివాహానంతరముకూడ శ్యామలరావు పోలవరము వెళ్ళలేదు. తల్లిదండ్రులనుకూడ రాజమండ్రిలోనే యుండగోరి వారందరును శుభముగ నటనే నసించుచుండిరి

ఆహా! నిర్మలప్రేమ మహాత్మ్య మేమిటిని గదా.

సంపూర్ణము.

భయంకర ధనాశాపిశాచము.

గ్రంథకర్త్రి:— ఆచంట సత్యవతీదేవిగారు.

ఆంధ్రదేశమున సంఘసంస్కారము లతి బాహుళ్యముగ నానాటికి మారుచున్నవి. అట్టి తరుణమునవలన సర్వజనగ్రాహ్యమగు భాషతో సాంఘిక నవలలను బ్రచురించు టత్యావశ్యకమేయని లోకము గ్రహింపకమానరు. అందు మానవుడొక పరమాణువు. అట్టి వానికి భగవంతుడు ధర్మార్థకామ మోక్షంబులనియెడి నాలుగు పురుషార్థముల ను సృజించినాడు. అందీ కలికాలంబున అర్థకామములందు తృష్ణలేని వారరుదు. అందర్థార్జనకయి వేనవేలు దుష్కృత్యము లొనర్తురు. అందువలనే 'ధనమూల మిదం జగత్' అని పెద్దలు నుడివియున్నారు. ఈ మా ప్రస్తుత నవలారాజమున నట్టి కథానకమే తెనుగునాడును పురస్కరించుకొని యాబాలగోపాల మర్థించునటుల నొక ఆంధ్ర కవయిత్రిచే వ్రాయబడినది.

ఈనవలయందు ధనాపిశాశాచి పీడితుడగు పాపారాయడొనర్చిన మిత్రద్రోహము మొదలగు దుండగములు చదువవలసినదేకాని వ్రాయునవికాదు. పాపారాయుని కోడిన [illegible]డగు సత్యవంతుని సత్యసంధత,ఆతని భార్యసుశీల నడవడి,పాపారాయుడు తననమ్మినబంటగు అప్పన్నచే సత్యవంతుని సముద్రమున దోయించుట సత్యవంతుడు పునర్జీవితుడగుట,ఆసంగతి తెలియక సుశీల సహగమనమునకు సిద్ధమగుచుండ సత్యవంతుడు సాక్షాత్తుగావచ్చుట, సాధుసంకీర్తన, పాపమునకు దగిన ప్రాయశ్చిత్తము, హైమామాధవుల ప్రేమైకత్వము, మొదలగుననేక సంఘ దురాచార నిర్మూలనములును, ప్రణయపూరితములును, నీతిబోధకములునగు విషయంబులు నిమిడి చదువరుల పాలిటి బంగారు పేటిక యనదగి యలరారుచున్నది. బాలబాలికలును, యువతీయువకులును, ప్రౌఢలును, కౌమారులును తప్పక చదువదగినది. వేయేల! నేటి సాంఘిక నవలలకు నాయకమణి. చదివినతర్వాత పైయంశములను నీవే గ్రహించి యిట్టి నవల నింకొక దాని నెప్పుడు ప్రచురింతురని వ్రాయుదువు. నేడే యొక ప్రతినికోనుము. వెల రు. 1—0—0

ఆఫీసులో హత్య.

గ్రంథకర్త:— జే. వి. రాధాక్రిష్ణన్‌గారు.

ఆంధ్రదేశములో నవలాయుగ మారంభమై సుమారు ఏబదివత్సరములు కావచ్చునుగదా! లక్షలాది నవలారాజములు వెలువడినవి. వెలువడుచున్నవి. ఒకప్పుడు బంగాలీభాషలోనుండి తర్జుమా చేయబడిన నవలలకు గొప్ప ప్రఖ్యాతి యుండేది. ఈనాడవి సాంఘిక, అపరాధపరిశోధక నవలా వర్గమునకు తీసి కట్టయినవి. అందు డిటెక్టివునవలల కాదరాభిమానము లాంధ్రదేశమున విస్తృతమ్మని యాంధ్రు లెరింగినదే. డిటెక్టివు అత్యంతనే యింగ్లీషుభాషా తర్జుమాయైన నవలారాజంబునకే విలువ యధికముగానున్నది. అట్టినవలలలో మా యీ „ఆఫీసులోహత్య" అతిదారుణ భీకర గాఢతర ప్రకంపనా ఘట్టములతో నలరారున దొక్కటి. ఇందు ఆరులక్షల రూపాయలు విలువగల వజ్రాభరణములు మున్నవారు మద్రాసి దొంగలతి నిపుణతతో నసాధ్యస్థలమునుండి హరించుట - ఆముగ్గురిలోనే యొకడు తక్కిన వారి కండ్లలో దుమ్ముకొట్టి హరింపనెంచుట అనుమానింపబడి నైదేండ్లు శిక్షింపబడుట నగేంద్రనాథుడను ప్రసిద్ధ పత్తేదారా కేసులో పనిచేసి తనపరిశోధనా విద్యాప్రావీణ్యత చూపునప్పుడనంత సంతోషమున ఆనందబాష్పములుకారును. ఒకప్పు డకాత్తుగా గుండె పగిలిపోవునంతటి విఘాతములు తట్టును. వేరొకప్పుడు పత్తేదారు యక్షరాక్షస గంధర్వాది దేవజాతులలోనొక్కడా యనిపించును. ఇంక దొంగలు ప్రతిక్షణము పోలీసువారిని చేయు మోసగింపులు, పత్తేదారులను పెట్టుబాధలు ప్రత్యక్షముగా గానుపించిన తావుననే యరక్షణమై,యంతర్ధానమై వేరొకరూపమున వేరొకచో వేరొక పనిలో మునిగియుండుట చదివితివా ఒడలు జలదరించును. ఆనగలమూట దొరకినది. ఎక్కడెక్కడ దొరకినదో నీకు తెలిసికొనవలెననే కుతూహలముంటే వేగిరంగా ఒక ప్రతికి ఆర్డరు చేయి,

వెల రు. 1—0—0.

కర్రా అచ్చయ్య అండ్ సన్స్, ఈశ్వర బుక్ డిపో, రాజమండ్రి.

కొరడా రాణి.

గ్రంథకర్త:— కె. యస్. మూర్తిగారు.

నవలాయుగంబున నన్నివిధంబులయిన నవలారాజములలో అపరాధ పరిశోధకనవలలకే యాదరణ మెండని మీరే సాక్షులు. ఈనవలారాజ మద్భుత కథాసంవిధానకము. ఇందు వారణాసీ నగరమున ప్రధానమంత్రి రాజద్రోహియై, కాముకుడై - రాకుమారిని, రాజ్యంబును నాసించి, అగ్నిసాక్షిగ బెండ్లాడిన భార్యను విడనాడి వేశ్యాలంపటుడై, తుద కామెను గూడ నిరసించి, హింసించి, రాజును రహస్యముగా బంధించెను. మంత్రికి పుత్రుండును, అద్భుత బలపరాక్రమోపేతుండు నగు రమేశదత్తుడు-మంత్రికి పుత్రుడని తెలియకుండగనే రాజోద్యోగియై, రాజభక్తిపరుడై యుద్యోగమును వీడి, కొరడారాణి యను పేరున రాజద్రోహుల నాశనము చేయసమకట్టిన పత్తేదారిణితో గూడి, మంత్రియే రాజద్రోహియని తెలిసికొని ప్రత్యక్షముగ నాతని నెదిరించి, తనపై వలపుగొన్న రాకుమారికి చివరవఱకు తన ప్రేమను దెలుపక, నామె ననుక్షణము రక్షింపుచు, తుదకు మంత్రిని ఖండించి, రాజును రాజ్యమున జేర్చి, రాకుమారిని పెండ్లాడెను. తండ్రి హంతకుడు- కొడుకు రాజభక్తితత్పరుడు- భార్య పత్తేదారిణి - ఇందలి విషయంబులను చదివి యెరుంగవలయునే గాని వ్రాయ నలవికాదు.

వెల రూ. 1—0—0.

కావలసినచో:—

కర్రా అచ్చయ్యా అండు సన్స్,

ఈశ్వర బుక్ డిపో,

రాజమండ్రి.

టైటిలు పేజీ మాత్రము ఇంపీరియల్ ప్రెస్సునందు ముద్రింపబడియె, రాజమండ్రి.